వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 22, మార్చి 2025 | 16 పేజీలు



## వడదెబ్బ తగలకుండా తగు చర్యలు



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

16లో..

- మన్యం హైటెక్ మోసానికి... గిరిజనుడు బలి...
- బహుళ జాతి కంపెనీలు గో బ్యాక్ అంటున్న గిరిజనులు..
- లేకం మధుకృష్ణ బలవన్మరణ పాపం ఎవరిది...?
- ఆర్గనైజర్ల ఆగడాలకు నిరసనగా మృతదేహంతో రాస్తారోకో...
- రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియాకు డిమాండ్..
- విత్తనోత్పత్తి సాగుకు పెట్టిన పెట్టుబడి ఇవ్వాలని మన్యం ఒత్తిడి...
- వ్యక్తిగత కారణాలతోనే మృతి చెందాడని చెప్పాలంటూ ఆర్గనైజర్ల బలవంతం..
- ఆర్గనైజర్ల గుప్పిట్లో జిల్లా యంత్రాంగం...?
- చందర్ రావు మృతికి విత్తనోత్పత్తి కంపెనీలు.. బాధ్యులు కాదా..
- విదేశీ విత్తనోత్పత్తి కంపెనీల దొంగాటలో సమిధలుగా గిరిజనులు...
- అధికారుల తీరుతో ప్రజా ప్రభుత్వానికి మచ్చ..
- మరణపుటంచున పదుల సంఖ్యలో విత్తనోత్పత్తి సాగు కుటుంబాలు...



2 లో..

# కలెక్టర్ సార్... ఇంకెన్నాళ్లీ హైటెక్ మోసం...

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త:** బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీల ఆర్గనైజర్ల అక్రమాలు మరో గిరిజన రైతు ప్రాణం తీసింది.. మన్యంలో హైటెక్ మొక్కజొన్న విత్తనోత్పత్తి రైతుల ఉసురుతీస్తోంది. విత్తనోత్పత్తి సాగుతో అధిక ఆదాయం వస్తుందని మన్యంలో రైతులకు గిరిజనేతర ఆర్గనైజర్లు కల్లిబొల్లి మాయ మాటలు చెబుతున్నారు. ముందస్తు అడ్వాన్సుల పేరుతో గిరిజనుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని మన్యంలో గిరిజన రైతుల జీవితాలతో చలగాటమాడుతున్నారు. విత్తనోత్పత్తి సాగు రొంపిలోకి గిరిజనులను దింపుతున్నారు. సాంప్రదాయ వ్యవసాయానికి భిన్నంగా సాగే ఈ విత్తనోత్పత్తి సాగు చేపడితే ఆర్థికంగా స్థిరపడతాం అని ఆలోచన యువ రైతు నూరేళ్ల ఆయుష్షు తీసింది.విత్తనోత్పత్తి సాగు దందాలో ఆర్గనైజర్ల అప్పుల వలలో చిక్కి అర్ధాంతరంగా తనువు చాలించాడు.



మృతి చెందిన రైతు లేకం మధుకృష్ణ

## ప్రెషర్ బాంబు పేలి యువకుడికి తీవ్రగాయాలు...



2 లో..

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాత వార్త :** ప్రెషర్ బాంబు పేలి యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన ఏజెన్సీ ప్రాంతాల్లో కలకలం రేపింది. విషయం పూర్వాపరాల్లోకి వెళితే శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇప్పగూడెం గ్రామానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి (35) అనే వ్యక్తి, అదే గ్రామానికి చెందిన కురసం ఇడుమయ్య, సోడి నరసింహారావు,పూసురి నాగేష్ తో వారి జీవన బృతికై ముత్యాల ధార జలపాతం గుట్టపైన అటవీ సంపద కోసం వెతుకుతూ కాలిబాటలో నడుస్తుండగా అక్కడ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అమర్చిన మందుపాతర(ప్రెజర్ మైన్) ఉందని తెలియక దాని పై అమాయక గిరిజన యువకుడైన బొగ్గుల కృష్ణమూర్తి అనే వ్యక్తి అడుగువేయటంతో ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మందుపాతర తేలడంతో కాలు పాదం పోగొట్టుకున్నాడు.



## వ్యవసాయ మార్కెట్‌లో ఇష్టారీతిన కొనుగోళ్లు

- లైసెన్స్ నెంబర్‌లు లేకుండా రైతుకు రశీదుల అందజేత
- రైతు నుండి రూపాయి కటింగ్ చేస్తున్న వైనం
- కొనుగోలు చేసిన వారం తర్వాత కూడా పడని డబ్బులు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు



16 లో..

**మహబూబాబాద్ బ్యూరో,మార్చి21,ప్రభాతవార్త:** మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ట్రెడర్లు కొనుగోలు చేసే సరకులకు సరైన బిల్లులు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు ఇచ్చిన బిల్ రశీదులో కనీసం వారి పేరు గాని, లైసెన్స్ నెంబర్ గాని, ఫోన్‌నెంబర్ గాని లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ సరకును కొనుగోలు చేసిన వ్యాపారస్థులు తమకు ఏదైనా నష్టం వాటిల్లితే రైతులు ఎవరిని అడగాలని ప్రశ్నిస్తున్నారు. వారు ఇచ్చిన రశీదులో ఎటువంటి వివరాలు ..

# కలెక్టర్ సార్... ఇంకెన్నాళ్లీ హైటెక్ మోసం...



మొదటిపేజీ తరువాయి

ఆర్గనైజర్ల కాసుల కక్కుర్తికి గిరిజన రైతులు బలి పశువులవుతున్నారు.

### మన్యం హైటెక్ మోసానికి... గిరిజన యువ రైతు బలి...

సీజెంటా కంపెనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగు చేసి ఆర్థికంగా నష్టపోయిన కచులపు చందర్ రావు అనే రైతు మృతి చెందిన ఘటన మరువకముందే వెంకటాపురం ప్రాంతంలో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. చిరుతపల్లి గ్రామానికి చెందిన లేకం మధుకృష్ణ హైటెక్ కంపెనీ మొక్కజొన్న విత్తనోత్పత్తి 2 ఎకరాలలో సాగు చేసి దిగుబడి రాక ఆర్థికంగా నష్టపోయాడు. ఈ క్రమంలో విత్తనాలు ఇచ్చిన ఆర్గనైజర్ అప్పు కట్టాలని ఒత్తిడి తేవడంతో దిక్కుతోచని స్థితిలో పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు అని మృతుడి భార్య ప్రసన్న తెలిపింది. ఈ క్రమంలో వ్యక్తిగత కారణాలతోనే మధుకృష్ణ మృతి చెందాడని తెలపాలని ఆర్గనైజర్ హుకుం జారీ చేసినట్లు తెలుస్తోంది. విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలు జిల్లా అధికారి యంత్రాంగాన్ని కట్టడి చేస్తుందని వినబడుతుంది. ఆర్గనైజర్లు తమ ఆర్థిక బలం, పలుకుబడితో అక్రమ కేసులు బనాయించడానికి కుట్రలు చేస్తున్నారన్న సమాచారం జిల్లావ్యాప్తంగా చక్కర్లు కొడుతోంది.

### బహుళ జాతి కంపెనీలు గో బ్యాక్ అంటున్న గిరిజనులు...

ఎండనకా...వాననక... గొడ్డు చాకిరీ చేసినా... పిడికెడు మెతుకులు కూడా చేతికి అందించలేని విదేశీ బహుళ జాతి విత్తనోత్పత్తి కంపెనీలు మాకొద్దంటూ గిరిజన రైతులు, ఆదివాసీ సంఘాలు గొంతెత్తుతున్నాయి. కడుపు నింపని సాగుతో కన్నీటి పర్యంతమవుతున్న గిరిజనులు బహుళ జాతి కంపెనీలు గో బ్యాక్ అంటూ గళమెత్తుతున్నాయి. సాగు చేస్తున్న మొక్కజొన్నలు మెర్క్యూరీ, లెడ్ లాంటివి అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారిన ఈ సాగు మాకొద్దంటూ ఆందోళనకు దిగుతున్నాయి.

### రాజకీయాలకు లోబడి అధికారులు భాంచంన్ దొర అని పరిపాలన చేస్తున్నారు. బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త.సురేందర్.

జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ బాధ్యతారహిత్యం వల్లనే రైతు ఆత్మహత్యలనీ బిజెపి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మధు అనే రైతు మనస్తాపానికి గురై శుక్రవారం పురుగుల మందు తాగి మరణించిన సంఘట జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించింది. ఈ క్రమంలో వెంకటాపురం మండల రైతులతో కొత్త సురేందర్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కొత్త సురేందర్ మొక్కజొన్న రైతులతో మాట్లాడుతూ గత నెల రోజులుగా ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మొక్కజొన్న నకిలీ విత్తనాల ఏజెంట్లుగా ఉంటూ, నకిలీ విత్తనాలును ఆదివాసి రైతులకు అమ్ముతున్నారన్నారు. దీనివల్ల ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న రైతులు ఆ నకిలీ విత్తనాలకు తీసుకొని వేల ఎకరాలకు పైగా మొక్కజొన్న సాగు చేశారన్నారు. ఈ క్రమంలో పంట పక్వానికి వచ్చే దశలో మొక్కజొన్న కంకికి గింజలు రాలేదని అన్నారు. కంపెనీల ప్రతినిధులను అడగగా వాళ్ళు ఈ సమస్య నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బహుళ జాతి కంపెనీల మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగులో పంటనష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు ఎకరానికి లక్ష రూపాయల చొప్పున పంట నష్టం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేసి నిందితులను శిక్షి ంచే వరకు వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాలు అమలులో ఉన్న ప్రాంతాలలో ఈ విధంగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారంటే అది ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ యొక్క బాధ్యత రహితమే అని అన్నారు. ములుగు జిల్లా అధికారుల యంత్రాంగం ఆదివాసి లపై దృష్టి పెట్టడం లేదని అన్నారు ఏటూరునాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాలలో విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీలు ఏజెన్సీ చట్టాల ప్రకారం తప్పనిసరిగా ఐటీడీఏ పీవో అనుమతులతోనే ఈ సీడ్ విత్తన కంపెనీలు రైతులకు అగ్రిమెంటు రూపంలో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 1960 మనీ లెండర్ ఆక్ట్ ఏమైందని అన్నారు. ఆదివాసి చట్టాలపై భారత రాజ్యాంగంలో రాయడమే తప్ప ఆదివాసి ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఆ యొక్క చట్టాలను అమలు చేయడంలో ములుగు జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో విఫలం అయ్యారని అన్నారు. మరణించిన వ్యక్తికి కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు లోబడి అధికారులు భాంచంన్ దొర అని పరిపాలన చేస్తున్నారన్నారు. మా హక్కులు మాకు ఇవ్వండి లేకపోతే ఇక్కడ నుండి వెళ్ళిపొండని అధికారుల తీరును ఘాటుగా విమర్శించారు.

### ఆర్గనైజర్ల ఆగడాలకు నిరసనగా మృతదేహంతో రాస్తారోకో...

ఆత్మహత్య చేసుకున్న లేకం మధుకృష్ణ ప్రభుత్వం కుటుంబానికి అండగా నిలవాలని ఆదివాసి సంఘాల నాయకులు కోర్స. నరసింహమూర్తి, ఊయిక. శంకర్, పుణెం. సాయి, పుణెం ప్రతాప్, సిద్దబోయిన. సర్వేష్, సిపిఐ తోట .మల్లికార్జున్, సిపిఎం గ్యానం. వాసు, చిట్టెం ఆదినారాయణ, కుమ్మరి శ్రీను ఆర్గనైజర్ల ఆగడాలకు నిరసనగా మృతదేహంతో రాస్తారోకో నిర్వహించారు. కనీసం ఉండటానికి ఇల్లు కూడా లేదని, ముగ్గురు పిల్లలతో ఉన్న వారి కుటుంబానికి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న విత్తనోత్పత్తి సాగుతో అయిన అప్పుల భారంతోనే తన భర్త పురుగుమందు సేవించి మృతి చెందాడని మృతుడి భార్య ప్రసన్న తెలిపింది.

### ప్రభుత్వానికి వాత పెడుతున్న అధికారుల తీరు..

సీడ్ విత్తనోత్పత్తి కంపెనీలు చేస్తున్న ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి చొరవతో ఈ సమస్య జిల్లా సరిహద్దులు దాటింది. ప్రభుత్వం దృష్టికి వెళ్ళడం లో ఆయన పాత్ర కీలకం. కానీ జిల్లా అధికార యంత్రాంగం మాత్రం నల్లేరు మీద నడకలా విచారణ కొనసాగించడం పైన తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి. విచారణ లో అలసత్వం ఉండడం తోనే రైతుల వరుస ఆత్మహత్యలు జరుగుతున్నాయని జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు .

# ప్రెషర్ బాంబు పేలి యువకుడికి తీవ్ర గాయాలు...

మొదటిపేజీ తరువాయి

### మావోయిస్టుల ఘాతకానికి అమాయక ఆదివాసి యువకుడు బలి : జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్..



మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోవడంలో బాగంగా సాధారణ ప్రజలను, యాత్రికలను, భక్తులను, అటవీ ఉత్పత్తుల సేకరణకి వెళ్లే ఆదివాసీలను సైతం టార్గెట్ చేస్తూ ప్రజలు నిత్యం నడిచే కాలి బాటల వెంబడి మందు పాతరలను అమర్చి వారి ప్రాణాలను బలిగొంటున్నారు. కర్రేగుట్టలను గేర్రిల్లా బేస్ గా మార్చే ప్రయత్నంలో బాగంగా మావోయిస్టులు అమాయక ప్రజలను టార్గెట్ చేస్తు మందు పాత రలు అమర్చుతున్నారు.

అదే విధంగా గత సంవత్సరం అటవీ ఉత్పత్తుల సేకరణక కోసం కర్రేగుట్ట అటవీ ప్రాంతంలోని చెలిమెల గ్రామంకి వెళ్తున్న వెంకటాపురం మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన అమాయక ఆదివాసీ బొగ్గల నవీన్, మావోయిస్టులు అమర్చిన మందుపాతర ప్రేలి తీవ్ర గాయలపాలు అయినాడు. అదే విధంగా మావోయిస్టులు అమర్చిన మందుపాతరలు ప్రేలి ధైవ దర్శనం కోసం కర్రేగుట్ట మీద కి వెళ్లిన వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన దర్ర సునీత తీవ్ర గాయాలుపాలు కాగా, అదే నెలలో కొంగల అటవీ ప్రాంతంలో వంటచేరుకు కోసం వెళ్లిన వాజీడు మండలం, జగన్నాధపురం గ్రామానికి చెందిన ఇల్లందుల ఏసు మరణించినారు. ఈ సందర్భంగా వెంకటాపురం, వాజీడు మండలలోని ప్రజలు అటవీలోకి వెళ్ళినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏమైనా అనుమానస్పదంగా మందుపాతరాలు కనిపిస్తే వెంటనే పోలీసుల కి సమాచారము ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకి సూచించినారు. ప్రజలు ఎవరు బయపడవద్దని ములుగు ప్రజల రక్షణ కోసం ములుగు జిల్లా పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, బాంబు డిస్పోజల్ తనిఖీ బృందాలతో నిరంతరంగా కర్రేగుట్ట అటవీ ప్రాంతంలో తనిఖీలు చేస్తున్నాయని అని తెలియజేసినారు. ఈలాంటి చట్టవ్యతిరేక పనులకి పాల్పడుతున్న మావోయిస్టులకి ప్రజలు ఎవరు సహకరించవద్దు అని తెలియజేసినారు. ఇటువంటి అమాయక ఆదివాసీల మీద జరుగుతున్న దాడులు పునరావృతం కాకుండా ప్రజా సంఘాలు ఈ సంఘటన పై స్పందించాలని జిల్లా ఎస్పీ కోరినారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంపరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**కుమ్మరి వాడలో డ్రైనేజ్ శుభ్రం చేయిస్తున్న 40 డివిజన్ కార్పొరేటర్ రవి.**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 21 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు పాటుపడినప్పుడే సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవించవచ్చునని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు శుక్రవారం గ్రేటర్ వరంగల్ నగరంలోని 40వ డివిజన్ ఉర్సు కుమ్మరి వాడలో డ్రైనేజ్ లో చెత్తచెదారం పేరుకపోయి దుర్వాసనతో, దోమల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుకున్నారన్న విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ రవి. ప్రజలకు ప్రాణంతకర వ్యాదులు సోకకుండా తగు చర్యలు చేపట్టాలని ఉద్దేశంతో శుక్రవారం రోజున మునిసిపల్ సిబ్బందితో డ్రైనేజ్ లో పేరుకుపోయిన చెత్త చెదాలను తొలగించి, రసాయణాలతో కూడుకున్న స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ డివిజన్ లోని ప్రజలు తమ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని స్థానిక ప్రజలను కోరారు. తమ ఇంటిలోని చెత్తను, పరిసరాలలోని చెత్తను తమ వీధుల్లోకి వచ్చే చెత్త సేకరణకు చెందిన ట్రాక్టర్స్ కు స్వచ్ఛ భారత్ ఆటో లకు తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా అందించాలని స్థానిక ప్రజలకు చెప్పారు. డ్రైనేజ్ లో చెత్తను వేయడం మూలంగ దోమలు, ఈగలు అధిక సంఖ్యలో వ్యాపించి వాటి ద్వారా ప్రాణంతకర వ్యాదులు ప్రభవిల్లె ప్రమాదం ఉందని ప్రజలు గమనించాలని స్థానిక డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కేయూ మొదటి గేటుముందు నల్లబ్యాడ్జీలు, ప్లకార్డుతో నిరసన

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :**

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సదస్సులు, సెమినార్లు, ధర్నాలు నిర్వహించడంపై నిషేధం విధిస్తూ ఓయూ రిజిస్ట్రార్ జారీచేసిన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వి.కావ్య, డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో కె.యు. మొదటి గేటుముందు నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డ్స్ తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వి.కావ్య మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఉద్యమాలపై ఆంక్షలు అప్రజా స్వామికమని, రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కులకు పూర్తి విరుద్ధమని అన్నారు. ఉస్మానియా వేదికగా ఎన్నో ప్రజాస్వామిక ఉద్యమాలు కొనసాగాయాని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ పాత్ర మరువలేనిదని అన్నారు. తక్షణమే విసి సంబంధిత యూనివర్సిటీ అధికారులు , రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఓయూ రిజిస్ట్రార్ జారీ చేసిన సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పి.డి.ఎస్.యు. ఇతర విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు పి.అనూష, గణేష్, యూనివర్సిటీ నాయకులు శ్రీజ, శివాంజీ, ప్రశాంత్ , రాజ్ కూమార్, నరేష్, సిద్ధు, నాగరాజు పాల్గొన్నారు.

# సాంప్రదాయ పద్ధతిలో గోమాతకు అంత్యక్రియలు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**



మండలంలోని పాలంపేట గ్రామానికి చెందిన బోడ మహేందర్ కు చెందిన ఆవు మృతి చెందగా హిందూ సాంప్రదాయ పద్దతిలో మనిషికి దహన సంస్కారాలు ఎలా చేస్తారో అదే విధంగా గోమాత కు దహన సంస్కారాలు నిర్వహించారు. గ్రామంలోని బోడ మహేందర్ రమ దంపతులు తాము పెంచుకుంటున్న ఆవు నాలుగు సంవత్సరాల క్రితం ఆవుదూడ కు జన్మనిచ్చింది. ఆవుదూడ ను తమ కుటుంబ సభ్యురాలిగా పెంచుకుంటున్న మహేందర్ దంపతులు శుక్రవారం ఉదయం ఆవు మృతిచెందగా ట్రాక్టర్ లో ఊరేగింపుగా తీసుకెళ్ళి ఖననం చేసి తమ అనుబంధాన్ని చాటుకున్నారు. మహేందర్ గొప్పతనాన్ని గ్రామస్తులు, జంతు ప్రేమికులు, పలువురు అభినందించారు.

# శిలాఫలకం వేశారు పనులు చేయడం మరిచారు.

## అభివృద్ధికి ఆమిడ దూరంలో శ్రీ వినాయక కాలనీ.

## డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు మా కాలనీ విజ్ఞప్తులను పరిశీలించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరుతున్న కాలనీవాసులు

***వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 21 ప్రభాతవార్త:***

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 43 వ డివిజన్ వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి అనుకోని ఉన్న శ్రీ వినాయక కాలనీ లో స్థానిక కార్పొరేటర్ అరుణ విక్టోర్ సహకారంతో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ పలు అభివృద్ధి పనులకు సుమారు నాలుగు నెలల క్రితం శిలాఫలకమ్ వేసి శంకుస్థాపన చేశారు. ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడంతో ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో పలు ఇబ్బందులతో సతమతమవుతున్నామని వాపోయారు. ప్రజా పాలన పేరుతో ప్రజలకు చేరువై ప్రజా సమస్యలను పరిష్కరించుటకు చేస్తామని చెప్పుకుంటున్న ప్రజా ప్రతినిధులు శ్రీ వినాయక కాలనీ పై శీతకను చూపటంలో ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్నారు. స్మార్ట్ సిటీ పేరుతో నగరంలోని కాలనీలన్నీ సుందరీకరిస్తుంటే! శ్రీ వినాయక కాలనీని అభివృద్ధి పనులను జరగకుండా ఆమెడ దూరంలో ఉంచడం పట్ల పలు అనుమానాలు లేకపోలేదఅంటున్న కాలనీవాసులు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి పనులు ప్రారంభించాలి.పోలుసాని సుభాష్ రావు వినాయక కాలనీ అధ్యక్షులు: మా కాలనీలో సైడ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్ల నిర్మాణానికి 04 డిసెంబర్2024 న వర్ధన్నపేట ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలు శంకుస్థాపన చేసి ఇప్పటివరకు కనీసం శ్రీ వినాయక కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న రంగసాయిపేట పట్టణంలో అంతర్భాగమైన శ్రీ వినాయక కాలనీ పై చిన్నచూపు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. అందరి గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చెక్కాచెదారం పేరుకుపోయి పలు సమస్యలు విలేకండం చేస్తున్నాయని నీతో కాలనీవాసులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇప్పటికైనా స్థానిక కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పందించి అభివృద్ధి పనులు ప్రారంభించాలని కాలనీవాసులు తరఫున విజ్ఞప్తి చేస్తున్నానని కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు తెలిపారు.

## హెచ్‌సీయు భూములపై రేవంత్ రెడ్డి కన్ను..!

***ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :***

హెచ్‌సీయు భూముల వేలాన్ని ఆపివేయాలని, వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు మాట్లాడుతూ" కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీల పై కక్షకట్టిందని, వాటి భూములను కాజేసి తన అనుయాయులకు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఒకరాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏవిధంగా ఉంటుందో తనచర్యల ద్వారా రేవంత్‌రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. గతంలో విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు వ్యతిరేకించినా అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టు నిర్మాణం పేరిట 100ఎకరాలు లాక్కునారని, ఇప్పుడు డెవలప్మెంట్ పేరుతో 400ఎకరాల హెచ్‌సీయు భూములు దొబ్బడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకమైన హెచ్‌సీయు, అగ్రికల్చర్ యూనివర్సిటీలపైనే కన్నేసిన రేవంత్ రెడ్డి ఓయూ నిర్బంధాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం మిగతా యూనివర్సిటీలపై కూడా కన్నేసిందని విద్యార్థులు మేల్కొని ఉద్యమాలకు సిద్ధం కావాలని, లేకపోతే యూనివర్సిటీలకు మనుగడ ఉండదన్నారు. ప్రభుత్వం వెంటనే వేలాన్ని నిలిపివేసి హెచ్‌సీయు అప్పగించాలని లేకపోతే ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు మేరుగు సాయికుమార్, ఇంచార్జ్ నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు అంబాల కిరణ్, ప్రశాంత్, పూజ, శివ, రాజ్ కుమార్, సాయి ప్రియ, అభి, ఫణీంద్ర, చంద్రశేఖర్, జగత్ కృష్ణ, విష్ణువర్ధన్, వంశీ, జానకిరాం తదితరులు పాల్గొన్నారు.



## సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్ష

### - ప్రొఫెసర్ జి.హరగోపాల్

***ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :***

దేశంలోని విభిన్న జాతులు, కులాలు, మతాలు, బహుళ సంస్కృతి, సాంప్రదాయాలతో కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ కేవలం సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు ద్వారానే సాధ్యమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్‌హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు, ప్రజాస్వామ్యం" అనే అంశంపై జాతీయ సెమినార్ రాజానీతీ శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జాతీయ సదస్సుకు కీలకోపాన్యాసకులుగా ప్రొఫెసర్ జి. హరగోపాల్ హాజరై మాట్లాడుతూ నిత్యంప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు తెచ్చి సమాజాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. చైతన్యయూతమైన ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్ శక్తుల ధన ప్రలోభాలకు లోనై ఓటర్లను ప్రభావితం చేయటం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదకరమన్నారు. "ఒకే దేశం ఒకే ఎన్నిక" భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతీయ సమాజానికి నష్టం కలగజేస్తుందన్నారు. రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు ఓటర్లను ఆకర్షించడానికి ఉపయోగపడుతున్నప్పటికి వాటి అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోదన్నారు. నేటితరం విద్యార్థులు సమాజ అభివృద్ధి బాధ్యతను, ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు. ముఖ్యఅతిథిగా గుల్బర్గా యూనివర్సిటీ యాక్టింగ్ వి.సి. ప్రొఫెసర్ జి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, ప్రజల అవసరాల కనుగుణమైన పాలనా అందిస్తేనే ప్రాంతీయ ప్రభుత్వాలకు, సంకీర్ణ ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని తెలిపారు. ప్రత్యేకఅతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం గౌరవ అతిథులుగా క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.మనోహర్ ప్రొఫెసర్ జోష్ జార్జ్, డాక్టర్ జి.కృష్ణయ్య పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సంజీవ్, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ విజయ్, డాక్టర్ భాగ్యమ్మ, మరియు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు. --



## గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

***నర్మెట, మార్చి 21 పభాతవార్త :***

గడ్డి మందు తాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన నర్మెట మండలంలోని హనుమంతపూర్ దొడ్లగడ్డ తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు దొడ్డగడ్డ తండాకు చెందిన కొర్రప్రదీప్ (25) హైదరాబాదులో కార్లు మోటార్ సైకిల్ కొనుగోలు అమ్మకం చేస్తూ ఉండేవాడని, ఈ వ్యాపారంలో అప్పులు కావడం, జల్సాలకు అలవాటు పడి గత ఐదు రోజుల క్రితం భార్యా పిల్లలతో తండాకు వచ్చి బుధవారం వ్యవసాయ బావివద్ద ఉదయం గడ్డి మందు తాగిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి మనోహర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎన్.నగేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## తాళం వేసిన ఇంట్లో చోరి

***దుగ్గొండి, మార్చి 21, ప్రభాతవార్త***

తాళం వేసిన ఇంట్లో చోరి జరిగిన సంఘటన మండలంలోని తిమ్మంపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ఇదే గ్రామానికి చెందిన కోడెం మల్లికాంబ జీవనం గడుపుతుంది. ఈ నెల 7న హన్మకొండలో ఉన్న కుమార్తె రమాదేవి దగ్గరకు తన ఇంటికి తళం వేసి పోయింది. 14 రోజుల తర్వాత ఇంటికి చేరుకున్నారు. ఇంటి తలుపులు పగలగొట్టి ఉన్నాయి. ఇంట్లోకి పోయి చూడగా వస్తువులు చెల్లచెదురయి ఉండటంతో పాటు ఇంట్లోని సూట్కేస్ తెరిచి ఉంది. రెండు తులాల బంగారు గొలుసు, 10 తులాల వెండి చోరి జరిగినట్లు బాదితురాలు స్థానిక పోలీసులకు తెలిపారు సుమారు విలువ రూ.2లక్షల సొమ్ము, రూ.10 నగదు చోరిజరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన స్థలానికి సీఐ సాయిరమణ, ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఇంట్లో చోరి జరిగిన పరిసరాలను పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.



## కూలీల ఆటోను ఢీకొన్న లారీ

### వరంగల్ జాతీయ రహదారిపై ఘటన

***నర్సింహులపేట,మార్చి 21, ప్రభాతవార్త***

వరంగల్ జాతీయ రహదారిపై మండలంలోని పెద్దనాగారం స్టేజి సమీపంలో శుక్రవారం తెల్లారురుఝామున నర్సింహులపేట నుండి వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీకొట్టిన సంఘటనలో చర్లపాలేం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ (39) మృతిచెందగా,మరో నలుగురికి తీవ్రగాయాలైన సంఘటన చోటు చేసుకుంది.శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...తొర్రూరు మండలం చెర్లపాలెం నుండి మరిపెడ వైపు మిర్చితోట ఎరడానికి తీసుకెళ్తున్న కూలీల ఆటోను పెద్దనాగారం స్టేజీ శివారులో గుర్తు తెలియని లారీ ఢీకొట్టడంతో కూలీల ఆటో అదపుతప్పి పల్టీలు కొట్టగా ఒకరు మృతి చెందడంతోపాటు మరో నలుగురికి తీవ్రగాయాలు కాగ క్షతగాత్రులను మహాబాద్ ఏరియా అస్పత్రికి తరలించగా,లారీ కోసం పోలీసులు అన్వేషిస్తున్నారు.



## పీడీఎస్ బియ్యం పట్టివేత

***బచ్చన్నపేట, మార్చి 21 పభాతవార్త :***

అక్రమంగా 2క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ హమిద్ తెలిపారు. బచ్చన్నపేట మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరులో ఎస్ఐ హమీద్ వివరాలను వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... యాదాద్రి జిల్లా రాజపేట మండలం పుట్టగుడా గ్రామానికి చెందిన బాదవత్ తిరుపతి రెండు క్వింటాళ్ల బియ్యాన్ని ద్విచక్రవాహనం ద్వారా తరలిస్తుండగా పోలీసులు పెట్రోలింగ్ లో భాగంగా పట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనంతోపాటు పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు.






# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన
# మహాదేవపూర్ బాలికల పాఠశాల ఆణిముత్యాలు

**హర్షం వ్యక్తం చేసిన**

**ఉపాధ్యాయ బృందం**

*మహాదేవపూర్, మార్చి 21, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల నుండి బాలికల విభాగం నుండి 100 మీటర్లు మరియు 400 మీటర్ల పరుగు పందెంలో బద్దెల విష్ణు ప్రియ 9వ తరగతి,వసంత అనుజ్ఞ ఎనిమిదవ తరగతి, మాడిగ అక్షి త ఏడవ తరగతి, పెద్ది మధులత ఆరవ తరగతి మరియు బాలుర విభాగం నుండి సంగం అభిరాం ప్రసాద్ తొమ్మిదవ తరగతి,సుంకరి ప్రద్యున్ ఆరవ తరగతి వీరు తేదీ 23.3.2025లో గాడియం స్పోర్టపియా స్కూల్ ఓ ఆర్ ఆర్ హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు



ఎంపికైనట్లు పాఠశాల పిడి గురుసింగ పూర్ణిమ తెలియజేశారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి సరిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం మధు, సుధారాణి, సరితా దేవి, హోలీ పాషా, శ్రీనివాస్, వసుధప్రియ, వీరేశం, సమ్మయ్య, లీలారాణి, రజిత, ఫర్జానా కౌసర్, షాహదాబేగం, ప్రసూన, దీపిక, ఆంజనేయులు మరియు మండల ప్రజలు అభినందించారు.

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోగలరు

**ఏపీఓ గిరి హరీష్**

*మల్హర్ రావు, మార్చి 21, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఫిష్ బ్రీడింగ్ పనులను మండల ఏపీ ఓ గిరి హరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేస్తే, ఒక్క రోజుకి 300 రూపాయల చొప్పున 100 రోజుల కు 30,000 రూపాయలు ఒక్క జాబ్ కార్డు కీ పొందవచ్చు అన్ని కూలీలకు వివరించడం జరిగింది, పని ప్రదేశం లో కూలీలకు మంచి నీళ్లు, నీడ పందిరి, మెడికల్ కిట్ ఏర్పాటు చేసినారు. అన్ని గ్రామ పంచాయతిల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అన్ని పని ప్రదేశంలో కూలీలకు మంచి నీళ్లు, నీడ పందిరి, మెడికల్ కిట్ ఏర్పాటు చేయగలరు అన్ని సూచించినైనది. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ బట్టు. రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేడగాని రాజయ్య,మేట్స్ మరియు కూలీలు పాల్గొన్నారు.

## 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**మహాముత్తారం మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు**

*మహాముత్తారం, మార్చి 21, ప్రభాతవార్త*



10వ తరగతి ఎగ్జామ్స్ ప్రారంభమైన మొదటిరోజు సందర్భంగా మహాముత్తారం మండల జడ్పిహెచ్ఎస్ పాఠశాలను మహా ముత్తారం మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సందర్శించి తగు సూచనలు చేయడం జరిగినది. దాంతో పాటుగా మండలంలోని కేజీబీవీ పాఠశాలను కూడా ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. మహాముత్తారం మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో దండు శ్రీనివాస్ , ఎంపీడీవో శ్రీనివాస్ రావు, పంచాయతీ కార్యదర్శి వేణు పాల్గొన్నట్లు తెలిపారు.

## సహకార సంఘం అభివృద్ధికై ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**పిఎసిఎస్ చైర్మన్ తోటపల్లి ప్రశాంత్**

*కాటారం, మార్చి 21, ప్రభుతవార్త*



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారేపల్లి(కే) యందు అధ్యక్షులు తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య మరియు డైరెక్టర్లు ఐలి రాజబాబు, చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్, మారపాక రాజేశ్వరి, బాసాని హిమాకర్, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బండి రమేష్, దండ్రు రాజయ్య రైతులు వెంకట్రాజం, భూపెల్లి రాజు, కుంభం రమేష్, సమ్మయ్య, రాజయ్య పురుషోత్తం, తదితరులు మరియు సంఘ సిబ్బంది మరియు సిఈఓ ఎడ్ల సతీష్ పాల్గొన్నారు.

## అకాల వర్షం అన్నదాతల పాలిట శాపం

*మహాదేవపూర్, మార్చి 21, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షంతో రైతులు తీవ్రంగా ఆందోళనకు గురయ్యారు. పంట చేతికొచ్చి సమయంలో కురిసిన వర్షంతో రైతులు కలాల్లో ఆరబోసిన మిరపకాయలు తడవకుండ ఉండడానికి తీవ్రంగా శ్రమించారు. అకాల వర్షంతో రైతుల గుండెల్లో రైళ్ల పరిగెత్తాయి. పంట చేతికొచ్చి మార్కెట్లో విక్రయించే సమయంలో ఆరబోసిన మిరపకాయలు తడవకుండ ఉండడానికి తీవ్రంగా శ్రమించారు. రైతే రాజు అనే మాట కలగా మారిందని వాపోయారు.

## పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం

*దుగ్గొండి, మార్చి 21, ప్రభాతవార్త*



పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. దుగ్గొండి హైస్కూల్లో పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులు 140మందికి 140మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మల్లంపల్లి హైస్కూల్ సెంటర్లో 110 మంది విద్యార్థులు పరీక్షలు రాసే వారన్నారు. 110మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగాయన్నారు. చీఫ్ సూపరిండెంట్ ఎలుగొండ రామస్వామి డిపార్టుమెంట్ అధికారి సిహెచ్.రమేష్, చెక్కింగ్ స్కాడ్ రాంబాబు, 8మంది ఇన్విజిలేటర్లు హాజరయ్యారన్నారు. మల్లంపల్లి సెంటర్లో చీఫ్ సూపరిండెంట్ భద్రమ్మ, డిపార్టుమెంటల్ అధికారి శ్రీధర్‌బాబు, సిట్టింగ్ స్కాడ్ ఉమారాణి, 7 గురు ఇన్విజిలేటర్లు పాల్గొంటారన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి యువకుడికి గాయాలు

*దుగ్గొండి, మార్చి 21, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుండి పడి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన అనే యువకుడు ద్విచక్ర వాహనంపై వెంకటాపురం నుండి మండల కేంద్రానికి వెళుతున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రిందపడటంతో తలకు, కాళ్లకు గాయాలయ్యాయన్నారు. చుట్టు పక్కల వారు గమణించి సందీప్‌ను చికిత్స నిమిత్తం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరళించారన్నారు.

## రాష్ట్రంలో రాభోయేది బిజెపి ప్రభుత్వమే

**-గోగుల రాణా ప్రతాప్**

*నల్లబెల్లి, మార్చి 21, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో రాభోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దస్తగిరిపల్లెతో పాటు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తడక వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో రాణా ప్రతాప్ సమక్షంలో శుక్రవారం బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి రాణా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలలో ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని సంక్షోభంలోకి నెట్టి దేశాన్ని అన్ని విధాలా దెబ్బతీసేలా పరిపాలించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుస్థిర ప్రభుత్వం సమర్థ ప్రధానిగా దేశంలో భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్రమోడి సుపరిపాలన కొనసాగిస్తూ ప్రపంచ పటంలో భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చిన విషయాన్ని భారతదేశంలోని ప్రతి వ్యక్తి గుర్తించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మండల నాయకులు ఊటుకురు చిరంజీవి, బత్తిని కుమార్, స్వామి, కక్కెర్ల సమ్మయ్య, మురికి మనోహర్రావు, దొమ్మటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పత్రం నిరుద్యోగులకు వరం

*చెన్నారావుపేట, మార్చి 21, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగులకు వరం లాంటిదని మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా రూ.6వేల కోట్లతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకురావడం హర్షనీయమని వెల్లడించారు. ఈ పథకం ద్వారా దాదాపు ఐదు లక్షల మందికి ఒక్కొక్కరికి రూపాయలు మూడు నుండి నాలుగు లక్షల స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇందుకుగాను మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని ఒకరోజే మూడు ఘనతలు అనగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తూ బిల్లు యువతకు స్వయం ఉపాధి కల్పించే రాజీవ్ యువ వికాసం పథకం అమలుపరిచిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలో మూడు ప్రథమ బహుమతులు సాధించిన పింగిళి మహిళా కళాశాల : ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమోళి

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మార్చ్ 21 :*
స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండకు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలలోమూడు ప్రథమ బహుమతులను కళాశాలవిద్య కమీషనర్ ప్రకటించారాని పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జువాలజీ, కెమిస్ట్రీ, హిస్టరీ సబ్జెక్టులు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ బహుమతులను సాధించాయని సంతోషం వ్యక్తం చేశారు.కళాశాలలోఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 4,5,6 తేదీలలో హైదారాబాద్ లో నిర్వహించిన జిజ్ఞాస రాష్ట్ర స్థాయి పోటీలకు కళాశాల నుండి మొత్తం ఎనిమిది సబ్జెక్ట్ లు పంపించగా అందులో మూడు అనగా జూవాలజీ నుండి డా. జి.సుహాసిని పర్యవేక్షణలో "గ్రీన్ సింథసిస్ ఆఫ్ కాపర్ నానో పార్టికల్స్ యూసింగ్ విథానియా సోమ్నిఫెర (ఎల్)లీఫ్ ఎక్స్ ట్రాక్ట్ కారాక్టరైజేషన్ అండ్ యాంటివైరల్ యాక్టివిటీఅగైనెస్ట్ ఇన్ఫ్లూయాంజా వైరస్" అనే అంశంపై ,అదే విధంగా కెమిస్ట్రీ నుండి డా. ఎం.అరుణ పర్యవేక్షణలో"సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ మోనోమర్ ఫ్రం కాస్టర్ ఆయిల్ యూజింగ్ ఎఫ్ ఈ సి ఎల్ 3 ఆస్ ఆన్ ఎకో ఫ్రెండ్లీ అండ్ ఇనెక్స్పెన్సివ్ క్యాటలిస్ట్ " అనే అంశంపై, అట్లాగే హిస్టరీ లో డా.కొలిపాక శ్రీనివాస్ పర్యవేక్షణలో " ఆర్ట్ అండ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ కాకతీయాస్ ఏ కేస్ స్టడీ ఆఫ్ ముప్పారం టెంపుల్ ఆఫ్ ధర్మసాగర్ మండల్ ఆఫ్ హనుమకొండ" పైన విద్యార్థులు ప్రదర్శించిన జిజ్ఞాస రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ బహుమతులను సాధించడం కళాశాలకు గర్వకారణమని ,ఇది కళాశాల అధ్యాపకులు,విద్యార్థుల ప్రతిభకు నిదర్శనమని ఆనందం వ్యక్తపరిచారు.. ఈసందర్భంగా జిజ్ఞాస పర్యవేక్షక అధ్యాపకులు డా. జి.సుహాసిని (జూవాలజీ), డా. ఎం.అరుణ(కెమిస్ట్రీ), డా. కె.శ్రీనివాస్(హిస్టరీ) మరియుజిజ్ఞాస పరిశోధక విద్యార్థులను ప్రిన్సిపాల్, బోధన ,బోధనేతర సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా.డి.సురేష్ బాబు,జిజ్ఞాస కోఆర్డినేటర్ డా. ఎం.ప్రశాంతి, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.



## కృత్రిమ మేధా ఎఫ్.ఎల్.ఎన్.ఏ.ఐ. ద్వారా ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కంప్యూటర్ల అవగాహన

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి పి ప్రావీణ్య**

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మార్చి 21 :*
ఈనాడు కృత్రిమ మేధా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హన్మకొండ జిల్లా కలెక్టరు పి ప్రావీణ్య మేడం, పీఎం శ్రీ కక్కిరాల పల్లి ప్రాథమిక పాఠశాలలోని 3.4.5 తరగతుల విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ నందు సి డి గ్రేడులు సాధించిన విద్యార్థులను కృత్రిమ మేధస్సు ద్వారా కంప్యూటర్లు మాట్లాడే మరియు వ్రాసిన భాషను చూడడం, ఆనందించడం మరియు అర్థంచేసుకోవడం " మొదలగు అంశాలపట్ల అవగాహనను పరిశీలించి తగు సూచనలివ్వడం జరిగింది. ఈ ఈ పాఠశాలలో గత వారంలో జిల్లా విద్యాశాఖ అధికారిని డి వాసంతి మేడం కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ) కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని డి. వాసంతి , మండల అభివృద్ధి అధికారి, మండల తహసిల్దారు, మండల విద్యాశాఖాధికారి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇరు పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .




## హసన్ పర్తి మహంకాళి ఆలయ పరిరక్షణ కోసం కదిలిన డివిజన్ ప్రజలు

*హసన్ పర్తి, మార్చి 21, ప్రభాతవార్త.*
గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి మార్కెట్ సమీపంలో గల మహంకాళి ఆలయ భూ పరిరక్షణకై డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హద్దులు నిర్ణయించుటకు ప్రయత్నించారు. ఆలయ సమీపంలో ఉన్న ఓ ఇంటి యజమాని ఆలయ భూమిని కబ్జా చేసుకుని అనేక ఏళ్లుగా అనుభవిస్తున్నాడని ఆరోపణలతో, డివిజన్ ప్రజలు శుక్రవారం తరలివచ్చి ఆలయ భూమిని పరిరక్షి ంచుటకు ప్రయత్నించారు. ఉదయం స్థానిక 66వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో మహంకాళి ఆలయ స్థలం యొక్క హద్దుల కోసం వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల పెద్దలు సామాజిక కార్యకర్తలు ఒక్కటిగా కదిలి వచ్చి గతంలో నిర్మించిన పునాది ఆనవాళ్ళ కోసం జెసిబి సహాయంతో ప్రయత్నం చేయడం జరిగింది. డివిజన్ బిజూలీది కార్మికులు ప్రజలు స్వచ్ఛందంగా కరసేవ చేశారు. ఉదయం ప్రారంభమైన పని మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగింది బయటపడ్డ ఆనవాళ్లను బట్టి మహంకాళి ఆలయ స్థలం హద్దులు నిర్ణయం జరుగుతుందని అందరూ సంయమనంతో ముందుకు వెళ్దామని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రజలకు విన్నవించారు. అక్కడికి వచ్చిన ప్రజలు పూర్వపు ఆలయ ఆనవాళ్లను కూడా అక్కడున్న నాయకులకు కార్పొరేటర్ కు గుర్తు చేశారు. కమిషనర్ ఆదేశించిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కానీ కనీసం బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కానీ చైన్ మెన్ కానీ క్షేత్రస్థాయి పరిశీలనలో ఉండక పోవడం పలు అనుమానాలకు దారి తీసింది. ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో తదుపరి కార్యాచరణ మరో రోజు పెట్టుకుందామని కార్పొరేటర్ మాట మేరకు అక్కడినుండి ప్రజలు కదలడం జరిగింది. అక్కడికి వచ్చిన ప్రజలందరూ ప్రభుత్వ ఆస్తులను పరిరక్షి ంచడంలో అధికారుల నిరక్ష ్య ధోరణిని ఎండగట్టారు. మరోసారైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వచ్చే, ప్రజల సహకారంతో ఆలయ భూమిని కబ్జాదారుల నుంచి విడిపించాలని, లేనిపక్షంలో కబ్జాదారులతో అధికారులు కుమ్మక్కైనట్లు ప్రజలు భావించవలసి వస్తుందని వారు హెచ్చరించారు. మరో రెండు రోజుల్లో మరోసారి డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున ఆలయ భూమి వద్దకు చేరుకోవడం జరుగుతుందని, సంబంధిత అధికారులు స్థా లెటర్ ద్వారా విషయాన్నీ తెలుసుకుని అక్కడికి రావాలని డివిజన్ ప్రజలు కోరుకుంటున్నారు.



## విద్యార్థినిలకు కళ్ళ అద్దాల పంపిణీ

*హసన్ పర్తి, మార్చి 21, ప్రభాతవార్త.*
గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటవ డివిజన్ ఎర్రగట్టుగుట్ట సమీపంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, కళాశాల విద్యార్థినులకు శుక్రవారం జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్. అప్పయ్య ఆధ్వర్యంలో కళ్లద్దాల పంపిణీ జరిగింది. గతంలో పాఠశాల, కళాశాలలో నిర్వహించిన పరీక్షలలో 60 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళ ఆవశ్యకతను గుర్తించారు. శుక్రవారం వారికి కళ్ళజోళ్లను డాక్టర్ అప్పయ్య అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో పిల్లలు అధికంగా సెల్ఫోన్లను ఉపయోగించడము, టీవీని చూడడము, ఎలక్ట్రానిక్ వస్తువులను ఉపయోగించడము అధికంగా చేయడం వలన కళ్ళ పై విపరీతమైనటువంటి ప్రభావం చూపుతోందని తెలిపాడు. వాటిని అపరిమితంగా వాడడం వలన, పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన కళ్ళను రక్షి ంచుకోవచ్చు అని సూచించాడు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె. అధికారి మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ పి. సుధా కృష్ణ, హెల్త్ సూపర్వైజర్ జి మంజుల, ఫార్మసిస్ట్ ఎస్. మాధురి, ఏఎన్ఎం సిహెచ్. స్వరూప, తదితరులు పాల్గొన్నారు.






## పదవ తరగతి తొలి రోజు పరీక్ష ప్రశాంతం:

**జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి డి వాసంతి**

*ప్రభాత వార్త హన్మకొండ విద్యా విభాగం మార్చ్ 21 :*
హనుమకొండ జిల్లా లో పదవ తరగతి మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారిని డి వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పరీక్షలకు రిజిస్టర్ చేసుకున్న రెగ్యులర్ విద్యార్థులు 11999 మరియు ప్రైవేటు విద్యార్థులు 4 కాగా 4 రెగ్యులర్ విద్యార్థులు మరియు 2 ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాయలేదు. జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి పరీక్షల కమిషనర్ 4 ఫ్లయింగ్ బృందాలు మొత్తం 38 పరీక్షా కేంద్రాలను సందర్శించారని, పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించారని తెలిపారు.

## హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఈ నేల 27 న ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర జరిగే బీసీల మహాధర్నాకు వేలాదిగా తరలిరండిబీసీ సంక్షేమ సంఘం**

**వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**

*మార్చి 21, ప్రభాతవార్త బాలసముద్రం :*
హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన హన్మకొండలోని బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో బిల్లును



ప్రవేశపెట్టి ఆమోదింప చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జోడో యాత్ర సందర్భంగా తెలంగాణలో ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం, రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42 శాతం పెంచుతు అసెంబ్లీలో తీర్మానం చేయడం హార్షనీయమన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం ద్వారా ఆమోదించాలని, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి బీసీల లెక్కలు తేల్చాలని డిమాండ్ లతో ఈనెల 27న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టి, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బీసీ విద్యార్థులు, బీసీ యువత, బిసి మహిళలు, బీసీ ఉద్యోగస్తులు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాసగాని అశోక్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ అరగంటి నాగరాజ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం పద్మజా దేవి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మెల శోభారాణి, బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి, సులోచన, ప్రమోద తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీని కలిసిన సురేందర్ రెడ్డి

*హసన్ పర్తి, మార్చి 21, ప్రభాతవార్త.*
వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో క్రైం డీసీపీగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన శ్రీ బెదరకోట జనార్ధన్ ని శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి కమిషనరేట్ కార్యాలయంలో కలిసి పూల బొకె అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ములుగు వార్త

## ఓటరి జాబితా రూపకల్పన కురాజకీయ పార్టీలు సహకరించాలి

**అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి**

*ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :*



ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన సూచించారు.గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1324 దరఖాస్తులు రాగా 1172 విచారణ పూర్తి చేశారని, 152 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 290 రాగా 94 విచారణ జరిగిందని 196 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 1295 దరకాస్తులు వచ్చాయని వాటిలో .1061 విచారణ పూర్తి కాగా 234 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1257 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 916 విచారణ పూర్తి కాగా . 341 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లును నియమించి జాభితా అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహశీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారళమ్మ జాతరకు హాజరైన ధనసరి సూర్య

*మంగపేట మార్చి21, ప్రభాత వార్త.*



రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచనల మేరకు ఈరోజు మంగపేట మండల తిమ్మాపూర్ గ్రామం లో నిర్వహిస్తున్న సమ్మక్క సా రళమ్మ ల జాతర కు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ ధనసరి సూర్య హాజరవ్వగా డోలు సన్నాయి తో స్వాగతం పలకి శాలువా తో సత్కరించారు తధానంతరం అమ్మవార్ల కు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదం స్వీకరించారు అదేవిధంగా వాగుడ్డుగూడెం, కట్టిగూడెం, చేరుపల్లి, గ్రామాలలో కళ్యాణం లకు హాజరై పూజ కార్యక్రమం లకు హాజరయ్యారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి తో పాటుగా జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేపట్టాలి

**ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి**

**ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి**

**షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి.**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

*ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :*



జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ (యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్స్ అప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించకపోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, డి ఎం జి సి సి ప్రతాప్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

**విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తె వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియ చేయండి.**

**మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

*ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :*



సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్ లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడినట్లు దృష్టి కి వస్తె వెంటనే 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలుపాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డిఎస్పి, డి ఎస్ ఆర్ బీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రోబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుర్గేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరగా సిఎం సాయనిధులు!!

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

### తాడ్వాయి మండల అధ్యక్షులు

### బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆద్వర్యంలో

*తాడ్వాయి(ప్రభాతవార్త(మార్చి21)*



మండలకేంద్రంలోశుక్రవారం ఈరోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులు అయినా కళ్ళేబోయిన భద్రయ్య గారికీ 50000/, గౌరమ్మ 60000/ సనప సూర్య నారాయణ 25000/ , పోలేబోయిన సృజన 60000/ , పూనెం లోకేష్ 60000/ అక్షరాలా మొత్తం రూపాయలు (2, 55000/ ) రెండు లక్షల రూపాయలు. చెక్కులను పార్టీనాయకులు పంపిణి చేశారు పేదలకు సి ఎం సాయనిధులు అండగా ఉంటాయన్నారు . ఈ కార్యక్ర మంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చు పటేల్ , ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరిల వెంకన్న , సింగిల్ విండో డైరెక్టర్ రంగర బోయిన జగదీశ్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి , అనుమాండ్ల రాజి రెడ్డి , సోషల్ మీడియా మండల ఇంచార్జి గజ్జల రాజశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కుటుంబాన్ని ఆదుకోవాలి

### సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు

*వెంకటాపురం అర్బన్.ప్రభాతవార్త*



వెంకటాపురం మండలంలోని చిరుత పల్లి గ్రామంలోని లేక మధు కృష్ణ. వయసు 27. భార్య. ముగ్గురు పిల్లలు. రెండు ఎకరంలు కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్న క్రమంలో. భౌల జాతి కంపెనీ విత్తనాలు అయిన సింగెంటా కంపెనీ విత్తనాలు తీసుకోవడం మూలంగా. రైతు లేక మధు కృష్ణ చనిపోవడం జరిగిందన్నారు. విత్తనాలు జన్మ మార్పిడి విత్తనాల వలన రైతుకు దిగుబడి రాక నష్టాలపాలై విత్తన ఏజెంట్ దగ్గరికి వెళ్లి డబ్బులు అడుగుతే సరైన సమాధానం చెప్పక డబ్బులు ఇవ్వను అనిచో రైతు మనస్థాపం చెంది పురుగుల మందు తాగి 20వ తారీకు సాయంత్రం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చనిపోవడం జరిగిందన్నారు. జన్యు మార్పిడి విత్తనాల వలన చిరుతపల్లి గ్రామంలో ఏడు పశువులు 15 మంది రోగాల బారిన పడ్డారన్నారు. ఇద్దరు వ్యక్తులు చనిపోయినారు అన్నారు. కావున ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గోదావరి తీర మండలాల్లో సాగుతున్న జెన్యూ మార్పిడి విత్తనాలను సింజంట మాన్సంటో హైటెక్ కావేరి మేయర్ తదితర విత్తన కంపెనీలను సీజేసీ. విత్తన కంపెనీ ల పైన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి ఏజెంట్ల పైన కంపెనీల పైన కేసులు నమోదు చేసి ప్రభుత్వం రైతులకు కోటి నష్టపరిహారం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ ములుగు జిల్లా కమిటీ కార్యదర్శి తోట మల్లికార్జునరావు. మరియు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా కమిటీ అధ్యక్షుడు గడ్డం రామకృష్ణ ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా డిమాండ్ చేసినారు ప్రభుత్వాన్ని. ఈరోజు ఆయా కుటుంబాలను పరామర్శించడం జరిగింది మొక్కజొన్న చేనులను పరిశీలించడం జరిగింది.



## టైలర్ ఇస్మాయిల్ మృతి తీరనిలోటు,,,,!!

### అన్నివర్గాల ప్రజలకు ఎన్నో సేవలు,

### కాటాపురంలో విశాదచాయలు

*తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి22)*



టిలర్ ఇస్మాయిల్ మృతి తీరనిలోటని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఉన్నట్టుండి స్వాస ఆడక గురువారం ఉదయం నుంచే అనారోగ్యానికి గురైనాడు. ఆర్థికంగా లేకపోయిన ఎన్నో సమస్యలను ,ఆటుపోట్లను ఎదుర్కోన్నాడు చేతులకష్టం పై ఆదారపడి టైలరింగు తో గ్రామస్తులవి, వేరేగ్రామాల ప్రజలవి బట్టలు కుట్టి పొట్ట పోసుకునేది.మనవరాలును సాది ఉన్నత చదువులు చదివించాడు.వివాహం చేద్దామని చూస్తున్నాడు. తనభాద్యత తీరుతుందని భావించేది. ఉన్నట్టుండి అనారోగ్యానికి గురైనాడు బార్యమనుమ రాలు దగ్గర ఉన్నప్పటికి వరంగల్ ఎం జి ఎం కుతరలించారు. వైద్యులుచికిత్స చేస్తుండ గానెమృతిచేందినట్లు కుటుంబ సబ్యులు తెలిపారు గ్రామంలో అందరికంటే సీనియర్ టైలర్ గయనిచేస్తున్నాడు. పేదవాడైనప్పటికి మంచిపేరుగల వ్యక్తిని అన్నివర్గాల ప్రజలు అంటున్నారు. అందరితో కలుపుగోలుగా ఉండేది. కాటాపురం రామాలయ వీదిలో ఉంటున్న ఇతను అందరిలో మంచిపేరు ప్రఖ్యాతులు గలవ్యక్తని యువకులు, మహిళలు అంటున్నారు. అన్నివర్గాల ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల గిరిజనులు ఇతరవర్గాల ప్రజలతో నోట్లోనాలుక వలె ఉండేది.

## ఇందిరమ్మ పాలనకు నిదర్శనం

## ప్రజా రంజకమైన బడ్జెట్

*నల్లబెల్లి మార్చి 21, ప్రభాతవార్త*



ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అనే పదానికి నిదర్శనమే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకమైన బడ్జెట్ అని కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని సాహసోపేత నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీలకు మేలు జరిగేలా బీసీ రిజర్వేషన్‌కు సంబంధించిన రెండు బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం చారిత్రాత్మక ఘట్టమని ఆయన గుర్తు చేశారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించడం వల్ల ఉద్యోగ ఉపాధి కల్పనతో రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బీసీలకు అవకాశం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ ఏడు బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని ఈ బడ్జెట్‌లో సంక్షేమ పథకాలు అమలుకు అనుగుణంగా ఉండడంతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రజారంజకమైన బడ్జెట్ ప్రవేశపెట్టడంతో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు తీర్మాణం చేయడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివిధ శాఖల మంత్రులు, శాసనసభ్యులకు కాంగ్రెస్ పార్టీ, మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 10వ తరగతి వార్షికపరీక్షలు

*గార్ల, మార్చి21 ప్రభాతవార్త:*

2024-2025 విద్యాసంవత్సరం గాను 10వ తరగతి వార్షిక పరీక్షలు మండల కేంద్రంలో పకడ్బందిగా ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనాయి. మండల పరిధి తొమ్మిది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, కస్తూరిభాగాంధి బాలికల పాఠశాలలతో కలిపి 11ప్రభుత్వ పాఠశాలలకు సంబందించిన 191మంది విద్యార్థులు, కాగా నాలుగు ప్రవేటు పాఠశాలలకు సంబందించిన 100మంది విద్యార్థులతో కలిపి మొత్తం 291మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావల్సి ఉన్నారని మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పెర్కోన్నారు. శుక్రవారం మొదటి రోజు తెలుగు పేపర్ పరీక్షకు గాను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 131మంది విద్యార్థులకు గాను 131మంది హాజరు కాగా, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల పరీక్షా కేంద్రంలో 160మందికి గాను 158మంది విద్యార్థులు పరీక్షకు హాజరై ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు తప్పా పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఆయన తెలిపారు. ఎస్సై షేక్ రియాజ్‌పాష ఆద్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించారు.

## ఏటూర్‌నాగారం వార్త

## తహశీల్దార్ కుఘనంగా సన్మానం,,,!!

### ప్రజాసమస్యలు పరిస్కారంగ సేవలు. అందించండి.

### మండలం అభివృద్ధిలో వెనుకబడింది

### మహిళల అభివృద్ధి చూడండి

*తాడ్వాయి ప్రభాతవార్త (మార్చి21)*



తాడ్వాయికి కొత్తగా వచ్చిన తహశీల్దార్ ను మహిళలు శాలువతో ఘనంగా సన్మానించారు. జిల్లా మహిళా కాంగ్రేసు అద్యక్షురాలు రేగ కళ్యాణి అద్వర్యంలో కామారం గ్రామపంచాయితీ మహిళలు తాహశీల్దార్ కార్యాలయాన్ని సందర్సించారు. ఈసందర్భంగా కళ్యాణి మాట్లాడుతు మండలం అభివృద్ధిలో వెనుకబడిందని తెలిపారు. మహిళల సమస్యలు పరిస్కరించాలని కోరారు. మండలం సమస్యలతో ఇమిడి ఉందన్నారు. తాహశీల్దార్ గా సేవలు అందించాలని కోరారు. కామారం గ్రామం అభివృద్ధి చెందుటకు చర్యలు చేపట్టాలని కోరారు. అధికారులను సమన్వయం చేసి అభివృద్ధికి అడుగులు వేయాలని సూచించారు.

## ఆరు లక్షల విలువ గల బయో ప్రొడక్ట్స్ సీజ్

### కేసు నమోదు

### అనుమతులు లేకుండా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు

### ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం;*



మండల కేంద్రంలో 12వ వార్డులో నివాసముంటున్న రావూరి వెంకటేశ్వరరావు ఎలాంటి అనుమతులు లేకుండా బయో ప్రొడక్ట్స్ మందులను అమ్మకాలు జరుపుతుండడంతో వ్యవసాయ శాఖ అధికారుల ఫిర్యాదుతో స్థానిక పోలీసులు సోదాలు జరిపి అక్రమంగా నిలువ ఉంచిన సుమారు ఆరు లక్షల విలువగల బయో ప్రొడక్ట్స్ మందులను స్వాధీనం చేసుకొని వెంకటేశ్వరరావు పై కేసు నమోదు చేసినట్లు ఏ ఎస్పీ శివ ఉపాధ్యాయ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరైనాబయో ప్రొడక్ట్స్ మందుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు

## శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయానికి సీసీ కెమెరాలు అందజేత

### కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ

*ప్రభాత వార్త ఏటూర్ నాగారం :*



మండల కేంద్రంలోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయనికి సిఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ శుక్రవారం మూడు సీసీ కెమెరాలను అందజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మడుగురి ప్రసాద్ మాట్లాడుతూ ఆలయ భద్రతను దృష్టిలో పెట్టుకొని ఆలయానికి సీసీ కెమెరాలు అందజేసిన సిఐ ఎస్ఐ గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో శివాలయం డైరెక్టర్లు ఇరవేణి రాంలాల్,ఇర్సవడ్ల కిరణ్,వలస తిరుపతి, కట్కూరి రాధికా, కర్ల అరుణ, దుర్గం కొమరయ్య, సోమంధపు నర్సింహులు, పెద్దబోయిన అర్జున్ ,గార పోషలు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,తాండ్ర శ్రీను,కంపెల్లి భాగ్య, బట్టు ప్రవీణ్, పెద్దబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రాములోరికి గోటి తలంబ్రాలు

**ఒడ్లు ఒలిచి భక్తిని చాటుతున్న శ్రీరామభక్తులు**

**పెద్ద ఎత్తున అన్నదానంకు బియ్యం వితరణ**

**విశేషంగా కృషి చేస్తున్న శ్రీరామదాసు భక్తమండలి**







భూపాలపల్లి, మార్చి21, (ప్రభాతవార్త)

శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కోసం శ్రీరామదాసు భక్తమండలి నిర్వాహకులు రామదాసు తిరుపతమ్మ, తిరుపతి ఆధ్వర్యంలో చేపట్టిన మహాయజ్ఞంలో ఎంతో రామభక్తులు తమ వంతుగా కోటి గోటి తలంబ్రాల కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. గోటితో ఒలిచిన తలంబ్రాలను మండలి సభ్యులకు అందజేయటం జరుగుతున్నది. అదే విధంగా నిత్యాన్నదానం కోసం భక్తులు పెద్దఎత్తున బియ్యంను సైతం తమ వంతుగా అందజేసి భక్తిని చాటుకుంటున్నారు.

**ఒడ్లు ఒలిచి భక్తిని చాటుతున్న రామభక్తులు**

:శ్రీరామదాసు భక్త మండలి రామదాసు తిరుపతమ్మ తిరుపతి వరిధాన్యంను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో గల శ్రీరామ భక్తులకు పంపగా వారు అత్యంత భక్తిశ్రద్ధలతో గోటితో ఒలిచి పంపించటం జరుగుతున్నది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ దంపతులు తిరుమల, కుమార్‌లు తలంబ్రాలను అందజేశారు. హన్మకొండ కాపువాడకు చెందిన కొక్కొండ బ్రహ్మచారి అన్నపూర్ణ దంపతులు సీతారాముల మీద ఉన్న ప్రేమతో కిలో మెలిమి ముత్యాలు కొనివ్వటం జరిగింది. హన్మకొండ నయింనగర్‌కు చెందిన భద్రకాళి సేవా సమితి సభ్యులు వరి ధాన్యంను ఒలిచి 15 కిలోల తలంబ్రాల బియ్యంను కాసర్ల వాణి రాజేశ్వర్‌రావు దంపతులు అందజేశారు. హన్మకొండ గుడిబండల్‌కు చెందిన అనంతుల కేదారి ఆధ్వర్యంలో సేకరించిన గోటి తలంబ్రాలను మండలి సభ్యులకు అందజేశారు. కోటిగోటి దీక్షలో భాగంగా చెల్పూర్ కాకతీయ థర్మల్ విద్యుత్ పవర్ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ప్రకాష్, గాయత్రిదేవి పుణ్యదంపతులు శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటి తలంబ్రాలను ఒలిచి శ్రీ రామదాసు భక్త మండలికి అందజేశారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అదే విధంగా కేటీపీపీ సూపరెండెంట్ ఇంజనీర్ జువ్వికుంట రామకృష్ణ, మంజుల పుణ్యదంపతులు గత మూడు సంవత్సరాల నుండి గోటి తలంబ్రాలను ఒలిచి శ్రీరామదాసు భక్తమండలికి అందజేశారు. గోదావరిఖని చెందిన మల్లికార్జుననగర్ మహిళలు గోటితో ఒలిచిన తలంబ్రాలను అందజేశారు.వైద్య రంగంలో ప్రజలకు సేవలు అందిస్తూ తీరిక లేకుండా ఉన్నప్పటికి వీలు కల్పించుకొని సీతారామల కళ్యాణం కోసం గోటితో తలంబ్రాలను తయారు చేసిన భూపాలపల్లి పట్టణంకు చెందిన డాక్టర్ తనూజరాణి, శ్రీనివాస్ దంపతులు శ్రీరామదాసు భక్త మండలికి అందజేశారు.

**పెద్ద ఎత్తున అన్నదానంకు బియ్యం వితరణ**

:కోటి గోటి దీక్షలో భాగంగా భద్రాచలం శ్రీసీతారామ కళ్యాణం జరగనున్న సందర్భంగా పెద్ద ఎత్తున భక్తజనం హాజరు కానున్నారు. హాజరు అయ్యే భక్తుల కోసం ఉచిత అన్నదానం నిర్వహణ కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్‌కు చెందిన శ్రీరామదాసు భక్తమండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బియ్యంను సేకరణ చేపట్టింది. చెల్పూర్ గ్రామంకు చెందిన శ్రీ ఉమామహేశ్వర గోల్డ్ వర్క్స్ గుగ్గిళ్ల మధుకర్,లత దంపతులు 25 కిలోల బియ్యంను అందజేశారు.కుందూర్‌పల్లి గ్రామానికి చెందిన తోకల బాపిరెడ్డి, కవిత దంపతులు సీతారాముల కళ్యాణార్థం 25 కిలోల బియ్యంను వితరణ చేశారు. పెద్ద ఎత్తున శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం కోసం ఒలిచిన తలంబ్రాలతో పాటు బియ్యంను సైతం విరాళం అందజేస్తున్న భక్తులకు ఎంతో రుణపడి ఉన్నామని శ్రీరామదాసు భక్తమండలి నిర్వాహకులు రామదాసు తిరుపతమ్మ, తిరుపతి అన్నారు.

# కార్పొరేట్ వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, మార్చి 21, (ప్రభాతవార్త)



ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవారింటికి కార్పొరేట్ వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను తిరుపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి కుటుంబంలో అనారోగ్య పరిస్థితులు ఎదురైనప్పుడు కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేక ప్రజలు ఇబ్బంది పడకూడదని గ్రహించిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ఉన్న ఆరోగ్యశ్రీ పథకం కంటే మరో ఐదు లక్షల రూపాయలను పెంచి పది లక్షల నుంచి 15 లక్షల వరకు ప్రతి కుటుంబంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అనేకరకాల అనారోగ్య పరిస్థితులకు చికిత్స చేయించుకునే సౌకర్యం కల్పించిందన్నారు. అంతేకాకుండా ఆరోగ్యశ్రీ పథకం కాకుండా శస్త్ర చికిత్సలతో పాటు ఇతర చికిత్సలు చేయించుకున్న బాధితులకు సైతం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, ఉపాధ్యక్షుడు మాలోతు మోహన్, నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, జంగిలి రవి, కోయల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

నల్లబెల్లి, మార్చి 21, (ప్రభాతవార్త)



శుక్రవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి అనురాధ స్థానిక ఎస్ఐ వి.గోవర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలు ఉండగా 354 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నట్లు వారు తెలిపారు. మొదటి రోజు 100 శాతం విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ప్రభుత్వ వైద్య సిబ్బంది శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి తెలియజేశారు. పరీక్షా కేంద్రాల చుట్టు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలియజేశారు. మొదటి రోజు విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోగానే వారి తల్లిదండ్రులు, బంధు మిత్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్ తెలియజేశారు. మొత్తానికి మొదటి రోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసింది.

## డిప్యూటీ సీఎం సతీమణిని కలసిన యువజన నాయకుడు

భూపాలపల్లి, మార్చి21, (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, తనయుడు సహేంద్ర విక్రమార్కను రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి బండం ఉమేష్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఓ ప్రైవేట్ కార్యక్రమంకు వచ్చిన సందర్భంగా సింగరేణి అతిథి గృహంలో కలసిన ఉమేష్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## నిర్దేశిత లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :




ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ) జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ అర్బన్, అర్బన్‌లలో మొత్తం వివిధ బ్యాంకులవారీగా 63బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు.ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ.4569.48 కోట్లు కాగా, మూడవ త్రైమాసికానికి రూ.3040.59 కోట్లతో 66.54 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 70.89, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 71.35, ప్రాధాన్యత రంగాలకు 59.31 మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ.4045.72 కోట్లకు గాను 2399.62కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ.523.76 కోట్లు కాగా, రూ.640.97 కోట్లు 122.38 శాతం మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయారంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు.మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార విస్తరణ లేదా కొత్త ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు కోసం రుణాలను అందించేందుకు మేళాలను ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్రరుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు.రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతీబ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. నాబార్డు వారి 2025-26 సంవత్సరానికి సంబంధించిన పొటెన్షియల్ లింకేడ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమన్వయ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఓఏ రామారావు నాయక్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ మేధస్సుతో నైపుణ్యాలను పెంపొందించవచ్చు.

### డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకుడు సీఈఓ నీకేలు గుండా

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 21 ప్రభాతవార్త:*

ఎంబీఏ విద్యార్థులు డిజిటల్ ఔత్సాహికత కృత్రిమ మేధస్సులో నైపుణ్యాలను పెంపొందించుటకు ఇలాంటి శిక్షణాలు ఎంతగానో దోహదపడతాయని డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకుడు సీఈఓ నీకేలు గుండా అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని ఖిలా వరంగల్ మండలం బొల్లి కుంట లో గల వాగ్దేవి కళాశాలలో ఎంటర్ప్రైజర్షిప్ డెవలప్మెంట్ సెల్ (టిడిసి) వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్, ఎంబీఏ విద్యార్థులకోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించి డిజిటల్ వ్యవస్థాపకత అనే అంశంపై మూడు రోజుల శిక్షణా శిబిరం నిర్వహించారు. డిజిటల్ ఔత్సాహికత కృత్రిమ మేధస్సులో నైపుణ్యాలను పెంపొందించేందుకు మూడు రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని 19 మార్చి నుండి మార్చ్ 21వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 300 మంది విద్యార్థులు, యువ ఔత్సాహికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డిజిటల్ కనెక్ట్ వ్యవస్థాపకుడు సీఈఓ నీకేలు గుండా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తి। టూల్స్ డిజిటల్ వనరులను ఉపయోగించి విద్యార్థులు తమ వ్యాపార ఆలోచనలను వ్యాపార మోడళ్లగా ఎలా రూపుదిద్దుకోవచ్చునో వివరిస్తూ, డిజిటల్ మార్కెటింగ్, బిజినెస్ మోడల్ కాన్వాస్ వంటి విషయాల్లో స్పష్టమైన అవగాహన కలిగించారు. విద్యార్థులు వారి స్వంత స్టార్టప్ ప్రారంభించాలన్న ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో ఆన్ఈజీ త్తి వ్యవస్థాపకుడు శ్రీ అభిషేక్ బొద్దు, మరియు విగ్నాన్ ఫౌండేషన్కి చెందిన డా. సురేష్ చంద్ర మరియు శ్రీ కుమార్ గుంటుపల్లి ముఖ్య వక్తలుగా హాజరై, తమ విలువైన అనుభవాలను, వ్యాపార వ్యూహాలను, ఆవిష్కరణా తత్వాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. కె. తిరుపతి రావు మాట్లాడుతూ: ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని మాత్రమే కాదు, వ్యాపారంలో విజయం సాధించడానికి అవసరమైన ఆలోచనా విధానాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ మూడు రోజుల శిక్షణ శిబిరంలో వస్థాపకత అభివృద్ధి సెల్ (ఇ.డి. సి.) నమన్వయకులు డా. వేణు కేసిరెడ్డి, ప్రిన్సిపాల్ డా. కె. ప్రకాష్, ఎం.బి. ఏ విభాగాధిపతి డా. వై. భాస్కర్ రావు, ఎంట్రప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ సెల్ (ని.దీ.ది.) సభ్యులు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## రేపు వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మల్టీకంట్రీ ఎడ్యుకేషన్ ఫెయిర్.

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 21 ప్రభ వార్త:*

గ్రేటర్ వరంగల్ నగరంలోని 17వ డివిజన్ పరిధిలోని కిలా వరంగల్ మండలం బొల్లి కుంట లో గల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 22 (రేపు) శనివారం రోజున టికాలేజ్డేజ్ కంపెనీతో కలిసి, క్యూఎస్, షోర్లైట్ స్పాన్సర్ చేసిన మల్టీకంట్రీ ఎడ్యుకేషన్ ఫెయిర్ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ రాజు చింతకింది శుక్రవారం ప్రకటనలో తెలిపారు. షోర్లైట్ స్పాన్సర్ చేసిన మల్టీకంట్రీ ఎడ్యుకేషన్ ఫెయిర్ను నిర్వహిస్తున్నామని చెప్పారు. టికాలేజ్డేజ్ హైదరాబాద్లోని ఒక గౌరవనీయమైన విద్యా కన్సల్టింగ్ సంస్థ, విద్యార్థులను వారి విద్యా లక్ష్యాల వైపు నడిపించడంలో దాని అత్యుత్తమ ప్రతిభకు ప్రసిద్ధి చెందింది. ఇది యూఎస్ఏ, యూకే, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఇటలీ, మాల్టా, ఆస్ట్రేలియా, జర్మనీ, మరిన్ని దేశాలలో అధ్యయన విదేశీ అవకాశాలను అన్వేషిస్తున్నామని తెలిపారు. వివిధ దేశాల నుండి 21 విశ్వవిద్యాలయ ప్రతినిధులు ఈ ఫెయిర్కు హాజరవుతున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగల అన్ని చివరి సంవత్సరం విద్యార్థులు, ఉత్తీర్ణులైన విద్యార్థులు, ఇతర అభ్యర్థులు, అలాగే కళాశాల విద్యార్థులలో ఎవరైనా, జిరాక్స్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు మరియు పాస్పోర్ట్ ఫోటోలతో 2025 మార్చి 22న ఉదయం 11 గంటలకు వెస్ట్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్లోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్లేస్మెంట్ సెల్లో రిపోర్ట్ చేయవచ్చు. ఈ కార్యక్రమంలో, అభ్యర్థులు బహుళ దేశాల నుండి విశ్వవిద్యాలయ ప్రతినిధులను కలుసుకుని దరఖాస్తు ప్రక్రియ, వీసా ప్రక్రియలు, అడ్మిషన్ ప్రక్రియలు, స్కాలర్షిప్ వివరాలపై అంతర్దృష్టులను ఉచితంగా పొందవచ్చు. మరిన్ని వివరాల కోసం, కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ బర్కత్ జివానీ నిర్వాహకులను పూర్తి వివరాల కోసం ఈ కింది సెల్ఫోన్ నంబర్లను 9182802656, 7981832132, 7799217487. సంప్రదించాలని కోరారు.

## స్వచ్ఛ సర్వేక్షన్2024 ఫీడ్ బ్యాక్ అందించేలా అవగాహన కల్పించండి

### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని థానాజి వాకడే

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

స్వచ్ఛ సర్వేక్షన్2024 యందు ఫీడ్ బ్యాక్ (ప్రజాభిప్రాయం) అందించేలా అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని థానాజి వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ల (సి ఓ)తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్2024 యందు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి ఎక్కువ మార్కులు సాధించడానికి ప్రజలను భాగస్వాములను చేసి సమాచారం అందజేయడం వల్ల నగరానికి మంచి స్కోరు లభిస్తుందని అ దిశగా సీవోలు రిసోర్స్ పర్సనల్ ద్వారా ఫీడ్ బ్యాక్ అందించేలా చూడాలని ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 31 తో 25!! రిబేట్ ముగుస్తున్నందున పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆర్పి లు ఫోన్ల ద్వారా సమాచారం అందించేలా చూడాలని ఈనెల చివరకు ఆర్థిక సం. ముగుస్తున్నందున బల్దియా కు బకాయి పడి ఉన్న ఇప్పటివరకు ఆస్తి నల్లా పన్నులకు చెల్లించని వారికి మెప్మా విభాగం ద్వారా ఆర్పీలు రెడ్ నోటీసులు అందజేసి పన్నులు చెల్లించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) రాజేశ్వరరావు టి ఎం సి రమేష్ సి ఓ లు సఫియా శ్రీలత సకినాల రమేష్ స్వాతి అలీ తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో నీటి సరఫరా సక్రమంగా జరగాలి

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

### ఉర్సు కరీమాబాద్ వాటర్ ట్యాంక్ లో ఆకస్మిక తనిఖీ

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నీటి సరఫరా లో నిరక్ష్యాన్ని ఉపేక్షి ంచేది లేదని వేసవికాలంలో నీటి సరఫరా సక్రమంగా జరపాలని వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం ఉర్సు కరీమాబాద్ వాటర్ ట్యాంక్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి నీటి సరఫరా లో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని ఉర్సు కరీమాబాద్ వాటర్ ట్యాంక్ లో నీటి సరఫరా నిలిచిపోయిందని తన దృష్టికి వచ్చిన వెంటనే తాను ఇక్కడికి రావడం జరిగిందని తెలుపగా వాల్వ్ లో సమస్య కారణం గా నీటి సరఫరా ఆగిపోయిందని ఏ ఈ తెలిపారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ నీటి సరఫరా లో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులు స్పందించి ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంక్ పరిధిలో ఉండే కాలనీలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నీటి సరఫరా లో ఏర్పడే సమస్యల పరిష్కారానికి పూర్తి బాధ్యత ఏ ఈ లు వర్క్ ఇన్స్పెక్టర్ లదేనని ఇరువురు సమన్వయంతో పనిచేసి ప్రజలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా చూడాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ మోజమిల్ వర్క్ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## సేధా తీర్చు కుంటున్న వృద్ధులు...

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని ధామేర గ్రామములో పురాతనమైన వేపచెట్లు



ఉన్నప్పటికీ ఎండ తీవ్రత ఉండగా వృద్ధులు వికలాంగులు ఉదయం పది గంటల నుండి సాయకలం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత నుండి రక్షి ంచుకొని సేదా తీర్చుకుంటారు అలాగే ఎండ కాలంన్నీ దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలు చెట్లకింద ట్నైపాసు చేసి ఉంటారు ఎండను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయితీ సిబ్బంది చల్లటి నీటి కుండాలను ఏర్పాటు చెయ్యడం వల్ల వృద్ధులు ఎండకు సేధా తీర్చుకొని నీటిని సేవించి చల్లదనాన్ని పొదడం హాయిగా ఉందని వారు ఈ సంధర్భంగా తెలిపారు........

## అప్పారి వెంకటస్వామి జీవితం ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయం

### టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*



యుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి గారి జీవితం నేటి ఉపాధ్యాయులకు ఎంతో ఆదర్శనీయమని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ అన్నారు. శుక్రవారం మార్చి 21 కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి 24వ వర్ధంతిని పురస్కరి ంచుకొని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్ని సంఘాలను ఐక్యం చేసి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం అనేక ఐక్య ఉద్యమాలు నిర్మించారని ,ఉపాధ్యాయుల ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీం సాధనకు, రీ గ్రూప్ స్కేల్స్ సాధనలో అప్పారి వెంకటస్వామి కీలకపాత్ర పోషించారని అన్నారు .ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్ , ,టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు తాటికాయల కుమార్ ,సి సుజన్ ప్రసాద్ రావు జిల్లా ఉపాధ్యక్షులు రాజారాం ,జిల్లా కార్యదర్శులు సి ఎస్ ఆర్ మల్లిక్ గుండు కర్ణాకర్ ,బి వెంకటేశ్వరరావు, టి కిషోర్ , రమేష్, నరసింహారావు ,డి రవీందర్ ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జి భాస్కరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



# పరీక్షాకేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలోని అన్ని పరీక్షాకేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించాలని.. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా లింగాలఘణపురం మోడల్‌స్కూల్‌లో, నెల్లుట్లలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షాకేంద్రంలో ఎన్ని గదులు ఉన్నాయి.. ఎంత మంది ఈరోజు పరీక్ష కి హాజరయ్యారు... అని చీఫ్ సూపరింటెండెంట్ శ్రీహరిని అడగగా పరీక్షా కేంద్రంలో 9 గదులను పరీక్షకు కేటాయించగా.. 214 మంది విద్యార్థులకి గాను అందరూ తెలుగు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అన్ని గదులను కలెక్టర్ కలియ తిరిగి ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం నెల్లుట్ల జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ చలపతిరెడ్డికి పలు సూచనలు ఇచ్చి సజావుగా అన్ని పరీక్షలు అయ్యేలా మానటరింగ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రమేష్, మండల తహసీల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాపేరు మార్చితే పోరాటం తప్పదు

**-ప్రజల మధ్య విబేధాలు సృష్టించే కుట్రలో భాగమే**

**- జనగామ జిల్లా జేపీసీ**

*జనగామటౌన్, మార్చి 21 పభాతవార్త :*



జనగామ జిల్లాపేరు మార్చితే మరో పోరాటానికి సిద్ధమని జనగామ జిల్లా జేపీసీ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం జనగామ జిల్లా జేపీసీ నాయకులు జనగామ స్ఫూర్తి స్థూపానికి నల్లకండువాలను ధరించి పాలాభిషేకం చేసి నిరసన తెలియచేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో గల ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద మంగళంపల్లి రాజు అధ్యక్షతన సమావేశమైన జనగామ జిల్లా జేపీసీ నాయకులు జనగామ జిల్లా పేరు మార్చకుండా జేపీసీ ప్రతిఘటించాలని తీర్మానించింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు నల్ల కండువాలు ధరించి జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం(జైన స్థూపం)కి పాలాభిషేకం చేసి జిల్లా పేరు మారిస్తే ఉద్యమానికి సిద్ధం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చాలని కొందరు కోరుకుంటే, జనగామ జిల్లా పేరు ఉండాలని అందరూ కోరుకుంటున్నారని తెలిపారు. జనగామ జిల్లా జేపీసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చడం అంటే ఇక్కడి మహనీయులను అవమానించడమే అన్నారు. ఏఒక్కరి పేరు పెట్టిన మిగితవారిని అవమానించినట్లు మిగితా వర్గాల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని, జనగామ జిల్లా పేరును యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మల్లిగారి రాజు, గండి నాగరాజు, ఆకులసతీష్, పిట్టల సురేష్, గంగాభవాని, మీసాల వెంకన్న, గన్ను కార్తీక్, కాసర్ల సుభాష్, నర్ర నవీన్, తిరుమల్ రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, నల్ల రాహుల్, మద్దెల కార్తీక్, కుమార్, అజయ్, ఇమ్రాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ రాయితీ అవకాశం సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ**

**- ఈనెల 31లోగా ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామటౌన్, మార్చి 21 పభాతవార్త :*



ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు 25శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే ఈనెల 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారలే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఈనెల 31వ తేదీలోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి రాయితీని పొందుతూ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు 25శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణ చేస్తున్నారన్నారు ఇప్పటివరకు జిల్లాలో 2415మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్‌కు రుసుము చెల్లించారని, ఈ ఒక్కరోజే 200మందికి ప్రొసీడింగ్ అందించామన్నారు. మిగతా వాటికి కూడా త్వరగా క్షేత్రస్థాయి వెరిఫికేషన్ పూర్తి చేసి ప్రొసీడింగ్‌లను జారీ చేయాలనీ సంబంధిత అధికారులకు తెలిపారు.నిర్ణీత గడువులోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా సిబ్బంది ప్రోత్సహిం చాలని తెలిపారు.సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, ఈనెల 31లోపు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు.సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం నంబర్ 9948187334, అలాగే జనగామ పురపాలక సహాయ కేంద్రం నంబర్ 8978207205లలో సంప్రదించవచ్చని తెలియజేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తా

**- ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి**

*జనగామటౌన్, మార్చి 21 పభాతవార్త :*



రానున్న ఆరుమాసాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో పీఆర్‌టీయు టీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొల్ల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు మీదుగా బైకుర్యాలీగా ఎన్‌ఎంఆర్ గార్డెన్‌కు చేరుకొని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన శ్రీపాల్‌రెడ్డికి ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి, పీఆర్‌టీయు టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి పాల్గొనగా ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ నన్ను గెలిపించి శాసనమండలికి పంపించిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. వచ్చే ఆరుమాసాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని తెలిపారు. ఏ రాజకీయ పార్టీలకు మద్దతుగా ఉండకుండా తనను గెలిపించిన ఉపాధ్యాయుల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవెళ్లిప రిష్కారిస్తానని తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయులు పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా ఇప్పించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో జనగామ జిల్లా పీఆర్‌టీయు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన "పది" పరీక్షలు

**- జిల్లా వ్యాప్తంగా 99.90శాతం హాజరు**

**- జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్**

*జనగామటౌన్, మార్చి 21 పభాతవార్త :*



జిల్లా వ్యాప్తంగా మొదటిరోజైన శుక్రవారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంతవాతావరణంలో ప్రారంభమైనాయని జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ తెలిపారు. జిల్లా మొత్తం 41పరీక్షా కేంద్రాలలో జరిగిన ప్రథమ భాషా (తెలుగు) పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 6221మంది విద్యార్థులకు గాను ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు కాగా, 6215మంది (99.90శాతం) విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా ప్రైవేటు విద్యార్థులు ఇద్దరు విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. అలాగే పదవ తరగతి పరీక్షాకేంద్రాలను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శుక్రవారం జనగామ జిల్లా లింగాలఘణపురం మండలకేంద్రంలోని మోడల్‌పాఠశాలతోపాటు నెల్లుట్లలోని ఉన్నతపాఠశాలను సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించినట్లు తెలిపారు. అదేవిధంగా బచ్చన్నపేట, నర్మెట పరీక్షాకేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు ఎస్.శ్రీనివాసచారి సందర్శించగా, ప్రత్యేక తనిఖీ బృందాలు జిల్లాలోని 12పరీక్షాకేంద్రాలను సందర్శించి తనిఖీలు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ సాంఘీక సంక్షేమ పాఠశాల, లింగాలఘణపురం పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు తెలియచేశారు. మొత్తం 22పరీక్షాకేంద్రాలను ఆయా విభాగాలకు చెందిన తనిఖీబృందం పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనగామ ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి.రవికుమార్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- తరిగొప్పులలో..:** తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం మొదటి లాంగ్వేజ్ తో ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 2వరకు జరగనున్నాయి. ఉదయం 9:30 నుండి 12:30 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్షలు రాసే విద్యార్థులు మొత్తం 113ఉండగా అందులో బాలికలు 46, బాలురు 67మంది అందరూ హాజరై పరీక్షలు రాసారని సెంటర్ చీఫ్ సూపరిండెంట్ గోపాల్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ, పోలీస్, ఆశా కార్యకర్తల సహకారంతో మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.

## నర్సంపేట వార్త

# యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు

*నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికిన అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి దర్శనానంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ టీటీడీ తరహాలో వైటిడి ఏర్పాటు చేయడం ప్రత్యేక నిధులు ప్రత్యేక పాలక మండలి ద్వారా దేవాలయ అభివృద్ధితో పాటు తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి తెలంగాణ రాష్ట్రాలలోని భక్తులు ప్రజలందరు యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి దర్శనం చేసుకొని రాభోయే



రోజుల్లో దేశ ప్రజలకు ఆకర్షించే స్థాయిలో యాదాద్రి ఉంటుందని ఆ దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంఖ సంతోషాలతో ఉండాలని, ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

*నెక్కొండ, మార్చి 21, ప్రభాతవార్త*

పంచాయతీ కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల ప్రధాన కార్యదర్శి చలకలపల్లి వీరస్వామి అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో హాజరై మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు రాష్ట్రంలో ఆరు నెలల నుండి తొమ్మిది నెలల వరకు వేతనాలు బకాయి పడ్డాయని వేతనాల కోసం ధర్నాలు చేస్తే తప్పా గ్రాంట్ ఇవ్వని పరిస్థితి ఉంది అని పంచాయతీ కార్మికులు వేతనాలు లేక అలమటిస్తున్నారని ప్రతినిధ్యం పనులు చేస్తేనే గ్రామాలు సస్యశ్యామలంగా ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రి, గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు జనవరి నుండి ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేస్తామని ప్రకటించిన మాట నేటికి అమలు కాకపోవడం పంచాయతీ ఉద్యోగ కార్మికులు జీవితాలు చాలా దుర్భరంగా ఉంగాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన వేతనాలు మొత్తం చెల్లించాలని వేత నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించే విధానాన్ని తక్షణమే అమలు చేయాలని రాష్ట్రంలో గత



ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 వలన మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల కార్మికులు అభద్రతా భావానికి లోనై అసంతృప్తితో చాలా మంది చనిపోయిన పరిస్థితి ఉందని ఆ విధానాన్ని తొలగించాలని అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో ఈ నెల 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఏ శాఖలో లేనటువంటి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని మా పంచాయతీ సిబ్బంది మీదనే పెట్టి దళితులైన 90 శాతం మందిని ఆదివారం సెలవులు పండుగ సెలవులు ఉద్యోగ భద్రత లేకుండా చాలా ఇబ్బందులు పెడుతున్నారని స్వయంగా ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ శాఖను పరిశీలించి ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో సందర్భంగా మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దుకై నిర్ణయం తీసుకోవాలని, 40 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య నరేష్, మండల ఉపాధ్యక్షులు ఈదునూరి సాయిలు, మెరుగు మదార్, జన్ను సూరమ్మ, సింగం ఐమా, సింగం ఉపేంద్ర, కనకం కృష్ణ, శ్రీను, చెరుకు, ప్రభాకర్, సింగారపు కర్ణాకర్, ఈదునూరి మహేషన, ఈదునూరి వెంకటేష్, ఇదునూరి ప్రవీణ్, పంజాల సబిత, చెరుకుల బుజ్జమ్మ, కొరెల్లి బుజ్జమ్మ కందిక యాగలక్ష్మి, కందిక రాధిక తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు అడవులే ఆధారం

*ఖానాపురం, మార్చి 21, ప్రభాతవార్త*

ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా అటవీశాఖ, స్వచ్ఛంద సంస్థల= సమాఖ్య ఆధ్వర్యంలో ఖానాపురం మండలంలోని పాఖాల చెరువు అడవి ప్రాంతంలోని బయోడైవర్సిటీ పార్క్ పరిసరాలలో వనదర్శిని కార్యక్రమంలో భాగంగా అడవిశాఖ డిప్యూటి రేంజ్ ఆఫీసర్ రీనా, సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్‌లు పాల్గొని మాట్లాడుతూ పారిశ్రామీకరణ, పట్టణీకరలతో అడవులు అంతరించిపోతున్నాయని, దాని వల్ల కాలుష్యం ఆందోళనకరంగా పెరిగి ఆక్సిజన్ లేక పట్టణాలలో మనుషులంతా ఉక్కిరి బిక్కిరై వాహనాలు కూడా తిరుగలేని స్థితి వచ్చిందని అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో ఎంత పకడ్బందీగా అడవుల నరికివేతను కాలిచవేతను ఆపినా మనకు సరిపోయే 33 శాతం అడవులు లేక కేవలం 24 శాతం మాత్రమే మిగిలాయని అన్నారు. డిల్లీ లాంటి పట్టణాల్లో సరి సంఖ్య బేసి సంధ్య విధానంతో వాహనాలు తిరగడానికి



పరిమితి విధించినారు. ఇంకా రాభోయే రోజుల్లో ఆందోళనకరంగా పెట్రోలు, డిజిల్, ఆక్సిన్ బంకుల్లో మనం ఆక్సిజన్ కొనే రోజులు రాకుండా జాగ్రత్త పడాలని కోరారు. తర్వాత ఏఎస్ఆర్ సంస్థ ప్రతినిధి ఎర్రబోయిన రాజేశేఖర్ మాట్లాడుతూ అడవులలో ఎంతఓ అమూల్యమైన అటవీ సంపద ఔషద మొక్కలు, అటవీలో జీవించే ఎన్నో వన్యమృగాలు నశించిపోతున్నాయని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తర్వాత స్వయం కృషి స్వచ్ఛంద ససంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులంతా పర్యావరణంపై, సకల జీవుల ప్రాణానికి ఆధారమైన అడవులను సంరక్షించుటపై పూర్తి అవగాహన కలిగి ఇతరులకు కూడా చెప్పాలని కోరారు. జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మాట్లాడుతూ మనం పీల్చే గాలిలోని కార్బన్‌డయాక్సైడ్‌ను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ సకల జీవులకు అందిస్తున్నాయని అందుకే చెట్ల విలువను తెలుసుకొని అందరు ఒక చెట్టుపోతే పది చెట్లు నాటాలని ఆశయంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌నగర్ సైనిక్ స్కూల్ ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి పీఈటీ వెంకటేష్, పాఖాల్ బేస్ క్యాంపు ఇంచార్జి విజయ్, శివ, వెంకట్రామ, నర్సయ్య, సైనిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్మికులకు టోపిల పంపిణి

*నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త*



వేసవి కాలం దృష్టా శానిటరి ఇన్‌స్పెక్టర్ నాగరాజు శానిటేషన్ సిబ్బందికి ఉచితంగా టోపీలను పంపిణి చేశారు. శుక్రవారం శ్రీరక్షా హాస్పిటల్ డా.విజయ్, డా.దివ్య చంద్ర దంపతులు దాతృత్వంతో అందించిన టోపిలను మున్సిపల్ కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఎండలు సమీపిస్తున్నందు పలు జాగ్రత్తలు పాటిస్తు తమ విధులను నిర్వతించాలన్నారు. అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు భిన్నంగా ఉన్న బడ్జెట్

*నర్సంపేట, మార్చి 21, ప్రభాతవార్త*



కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు బడ్జెట్ బిన్నంగా ఉందని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల సందర్భంగా పిసిసి ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాణిక్‌రావుఠాకూర్ సమక్షంలో కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లతో పాటు ఇతర ఆర్థిక, విద్య, సామాజిక అంశాల పైన హామీలు ఇచ్చారు. అందులో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కుల గణన చేసి 56 శాతం లెక్క తేల్చి 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇటీవల అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపడం ప్రధానమంత్రి అపాయింట్మెంట్ అడగడం అభినందనీయమన్నారు. బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఏప్రిల్ మొదటి వారం నుంచి గడప గడపకు బీసీ కార్యక్రమం ద్వారా బీసీలను చైతన్య పరిచి సమీకరించి బీసీ హక్కుల సాధన కోసం ఉద్యమాలను తీవ్రతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య, బర్ల సందీప్, రామగిరి రవికుమార్, కంద వెంకటేశ్వర్లు, పద్మ, కమ్మాల అరుణ, మండల శ్రీలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# వైదిక జ్యోతిష్య సమ్మేళనంలో శ్రవణ్‌శాస్త్రికి ఆహ్వానం

*నెక్కొండ, మార్చి 21, ప్రభాతవార్త*



నెక్కొండ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల వాస్తు జ్యోతిష పండితులు ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 23న జరిగే జాతీయ స్థాయి వైదిక జ్యోతిష్య సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు శ్రావన్‌శాస్త్రి బూరుగుపల్లికి ఆహ్వానం అందింది. విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రోజున విజయవాడలో నిర్వహించనున్న వైదిక జ్యోతిష సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేసిన వాస్తు సిద్ధాంతులు, జ్యోతిష్య పండితులను ఆహ్వానించిగా వారిలో తనకు చోటు దక్కడం సంతోషంగా ఉందని శ్రావణ్‌శాస్త్రి తెలిపారు.

# ఫైరింగ్‌లో పోలీస్ సిబ్బంది మెలకువలు నేర్చుకోవాలి

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మామునూరు బెటాలియన్ సమీపంలోని ఫైరింగ్ రేంజ్‌లో జయశంకర్ జిల్లాలోని పోలీసు అధికారులు ఈ ఏడాదికి సంబంధించిన ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఈ సాధనలో ఎస్పీ కిరణ్ ఖరే, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పిస్టల్‌తో, ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, వివిధ ఆటోమేటిక్ వెపన్లతో ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధికారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంచుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..ఫైరింగ్‌లో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మంచి మెలకువలు చేర్చుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమైనవన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, డి.ఎస్.పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నర్సింగ్ విద్యార్థులకు తాత్కాలికంగా ఆయుష్ భవనాన్ని వినియోగానికి అవకాశం కల్పించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



నర్సింగ్ విద్యార్థులకు తరగతులు నిర్వహణకు తాత్కాలికంగా ఆయుష్ భవనం వినియోగించడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్‌సీ, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్థులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం గురించి కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏ ఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల ఆలస్యంను నియంత్రించాలి

## సీఎండీకి వినతి పత్రం అందజేసిన జనక్‌ప్రసాద్

*భూపాలపల్లి, మార్చి 21, ప్రభాతవార్త*

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి తగ్గిపోతున్న క్రమంలో విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ఉపరితల గనులకు తక్షణమే అనుమతులు వచ్చేందుకు పరిష్కారం చూపాలని సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) సెక్రటరీ జనరల్ బి జనక్‌ప్రసాద్ కోరారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాంను శుక్రవారం సింగరేణి భవన్‌లో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి తగ్గిపోవటం వలన, కేటిపిఎస్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం పడుతుందని, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంబందిత పనులను వేగవంతం చేయాలని కోరారు. అదే విధంగా జైపూర్ 800 మెగావాట్ల అదనపు విద్యుత్ ప్లాంట్‌లను వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇల్లందు జీకే ఓసీ, కొత్తగూడెం జేకే ఓసికి సంబందించిన అనుమతుల ఆలస్యాన్ని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారంకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోల్ సెక్రటరీలతో చర్చలు జరిపినట్లు ఈ అంశాలపై సీఎండీ సానుకూలంగా స్పందించినట్లు జనక్‌ప్రసాద్ తెలిపారు. ఆయన వెంట జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం

## రెండు కేంద్రాల్లో 359 మంది విద్యార్థుల హాజరు

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

*గణపురం మార్చ్ 21 ప్రభాత వార్త*



గణపురం మండలంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12.30 వరకు కొనసాగాయి. మండలంలో గణపురం మోడల్ స్కూల్, చెల్పూర్ ఉన్నత పాఠశాలలో రెండు చోట్ల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మోడల్ పాఠశాలలో 185 మంది విద్యార్థులు, చెల్పూర్ పాఠశాలలో 175 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కావాల్సి ఉండగా మోడల్ పాఠశాలలో ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యారు. మొత్తం రెండు సెంటర్లలో కలిపి 360 మంది హాజరు కావాల్సి ఉండగా 359 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించి విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి పరీక్షా కేంద్రాల ప్రాంగణంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పంట పండలేదని పురుగుల మందు సేవించి వృద్ధురాలు మృతి

*భూపాలపల్లి క్రైమ్, మార్చి 21, ప్రభాత వార్త:*



భూపాలపల్లి మున్సిపాలిటీలోని సి ఆర్ నగర్ కు చెందిన గాజుల సారమ్మ (56) గత రెండు సంవత్సరాల నుండి బీపీ మరియు కీళ్ల నొప్పుల తో బాధపడుతూ అలాగే తన కుమారుడికి ఇద్దరు ఆడపిల్లలే సంతానమని బాధపడుతూ తన వ్యవసాయ భూమిలో వేసిన పంట సరిగా పండలేదని నిత్యం బాధపడుతూ ఉండగా 20వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి అస్వస్థకు గురవడంతో వెంటనే ఆమెను జిల్లా కేంద్రంలోని వంద పడకల హాస్పిటల్ లో జాయిన్ చేసి తర్వాత మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించింది. మిథిలాలి కొడుకు గాజుల మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపారు.





# నర్సింగ్ విద్యార్థులకు తాత్కాలికంగా ఆయుష్ భవనాన్ని వినియోగానికి అవకాశం కల్పించాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*




నర్సింగ్ విద్యార్థులకు తరగతులు నిర్వహణకు తాత్కాలికంగా ఆయుష్ భవనం వినియోగించడానికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య, నర్సింగ్, ఆయుష్, సీహెచ్‌సీ, టీజీఎంఎస్ఐడిసి ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఆయుష్ భవనంలోని రెండు అంతస్థులను నర్సింగ్ కళాశాల నిర్వహణకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కార్యాలయం నుండి అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి, కళాశాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సింగ్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు. తాత్కాలికంగా భవనం వినియోగం గురించి కమిషనర్ తో మాట్లాడతానని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డా మధుసూదన్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేశం, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరి, ఆయుష్ ఇంచార్జ తనూజా రాణి, టిజిఎంఎస్ఐడిసి డీఈ రాందేవ్, ఏ ఈ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో పశుపోషకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

## జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి

*భూపాలపల్లి రూరల్, మార్చి 21, ప్రభాత వార్త:*

వేసవిలో వడ్డె దెబ్బకు గురైన పశువులను వెంటనే చల్లని గాలివీచే ప్రదేశం లోకి తీసుకెళ్లి ఉష్ణోగ్రత తగ్గించడానికి నీటితో కడగడం చాలా నుదుటిమీద మంచు ముక్కలు ఉంచడం, చల్లని గోన సంచి 45 కప్పాలని వెంటనే పశు వైద్యుడుని సంప్రదించాలని ఆయన పర్యవేక్షణలో సెలైన్, సోడియం క్లోరైడ్ అందించాలని శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి అవసరమైన చికిత్స చేయించాలని ఈ వేసవికాలంలో ఉష్ణోగ్రతలు గతంలో కన్నా ఈ సంవత్సరం ఎక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలపడం జరిగిందని పశువులు గొర్రెలు మేకలు అనారోగ్యానికి గురి కాకుండా వడదెబ్బ బారిన పడకుండా సంరక్షి ంచుకోవాలని వాతావరణ మార్పులకు అనుగుణంగా వాటిని శాస్త్రీయ యాజమాన్య పద్ధతిలో పెంచడం వలన వాటి ఉత్పాదక శక్తి తగ్గకుండా రైతు ఆశించిన ఫలితాలు పొందవచ్చునని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి ఒక ప్రకటన లో తెలిపారు..

# హైపర్ కార్యాచరణకు ప్రణాళిక

## విద్యుత్ శాఖ ఎస్ఈ మల్సూర్

*భూపాలపల్లి, మార్చి 21, ప్రభాతవార్త*

ప్రకృతి వైపరిత్యాల వలన భారీ వర్షాలు, ఈదురు గాలులు సంబవించినప్పుడు అతి తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్దరణ చేపట్టడానికి హైపర్ అనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించటం జరిగిందని భూపాలపల్లి సర్కిల్ సూపరెండెంట్ ఇంజనీర్ మల్చూర్ వెల్లడించారు. సమర్ధవంతంగా హైపర్‌ను నిర్వహించటం కోసం ప్రతి ఒక ఉద్యోగి భాద్యతతో హెడ్ క్వార్టర్‌లో ఉండి అవసరమైన మెటెరియల్, సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, అనంతరం సమాచారాన్ని తీసుకొని సరిగ్గా చేరవేయటం, మెటేరియల్, సిబ్బందిని సమీకరించి ప్రణాళిక చేయటం జరిగిందన్నారు. ఈ హైపర్ కార్యాచరణ ప్రణాళిక భారీ వర్షాలు, ఈదురు గాలులు సంబవించినప్పుడు చాలా ఉపయోగ పడుతుందని, విద్యుత్ పునరుద్దరణ వేగవంతం అవుతుందని వెల్లడించారు.

# నేషనల్ సికిల్‌సెల్ అనీమియా ఎలిమేషన్ మిషన్‌పై అవగాహన కల్పించాలి

## -డియంహెచ్‌వో మురళిధర్



**మహబూబాబాద్ టౌన్,మార్చి21,ప్రభాతవార్త:** నేషనల్ సికిల్‌సెల్ అనీమియా ఎలిమేషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ సికిల్‌సెల్ అనీమియా అనేక ఒక వంశానుగత రక్త రుగ్మత, సాధారణంగా మనిషి రక్తంలోని ఎర్రకర్త కణాలు గుండ్రని ఆకారంలో ఉంటాయని, ఈ కణాలు రక్తనాళాల ద్వారా శరీరమంతా ప్రయాణిస్తూ వివిధ అవయవాలకు ప్రాణవాయువును సరఫరా చేస్తుంటాయన్నారు. కొంతమందిలో జన్యు సంబంధ మార్పుల వల్ల ఎర్రరక్త కణాలు కొడవలి ఆకారంలో మార్పు చెందుతాయని, ఈ సికిల్‌సెల్ ఉన్న వారి రక్తకణంలోని ఒక జన్యువు సికిల్ సెల్ గాను, ఒకటి మాములుగాను, ఉన్నట్లైతే అటువంటి వారిని సికిల్ సెల్ క్యారియర్లు వీళ్లకి మాములుగా ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండవని అయితే వివాహం చేసుకున్న దంపతుల ఇద్దరికి ఇటువంటి లక్షణాలు ఉన్నట్లైతే వారికి పుట్టే పిల్లలు రక్తకణంలోని రెండు జన్యువులు వంపు తిరిగి ఉంటాయన్నారు. ఈ వ్యాది ఉన్నవారు రక్తహీనతకు గురవుతారన్నారు. తగిన చికిత్స తీసుకోకపోతే తీవ్రమైన సమస్యలతో బాధపడుతారన్నారు. సికిల్‌సెల్ వ్యాది లక్షణాలు సాధరణంగా ఆరు నెలల వయసు లో ప్రారంభమవుతాయని అవి ఒక వ్యక్తి నుండి మరోక వ్యక్తికి భిన్నంగా ఉంటాయని అవి కాలక్రమంగా మారవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొగ్రాం ఆఫిసర్స్ డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్‌రావు, లక్ష్మినారాయణ, ప్రొగ్రాం ఆఫిసర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, విజయ్‌కుమార్, డాక్టర్ గణేష్, డాక్టర్ రమేష్, డిప్యూటి మాస్‌మీడియా కొప్పు ప్రసాద్, కె.వి రాజు, పురుషోత్తం, సబ్‌యూనిట్ ఆఫిసర్ రామకృష్ణ, వడ్డెబోయిన శ్రీనివాస్, డిఈవో ఉమాకర్, అరుణ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

## ప్రశాంతంగా ఎస్ఎస్‌స్సి పరీక్షలు ప్రారంభం



**బయ్యారం,మార్చి21,ప్రభాతవార్త:** పదొవ తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల విద్యాశాఖ అధికారి దేవేంద్రచారి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం ఈ పరీక్షలకు మండలవ్యాప్తంగా ఏడు పాతశాలలకు చెందిన 95మంది బాలురు, 77మంది బాలికలు మొత్తంగా 172మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మొబైల్ ఫోన్‌లు అనుమతి లేదన్నారు. మొదటిరోజు బయ్యారం జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో ఉదయం 9.30గంటల నుండి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా పరీక్షలకు ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాతంమైన వాతావరణంలో పరీక్షలు వ్రాసి వందశాతం ఉత్తీర్ణత సాదించాలని కోరారు.

## ఘనంగా నీటి దినోత్సవ అవగాహన సదస్సు



**కురవి,మార్చి21,ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని రైతువేధికలో శనివారం రోజు నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడివో వీరబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి భూగర్భ జలశాఖ డిప్యూటి డైరెక్టర్ వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నీటి సంరక్షణ అవగాహన సదస్సు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## డైలీవేజ్ వర్కర్లకు గెజిట్ ప్రకారమే జీతాలు చెల్లించాలి

**గార్ల, మార్చి21 ప్రభాతవార్త:** గిరిజన ఆశ్రమపాతశాలలు, హస్టల్‌లలో డైలీవేజ్ కాంటినెంట్, పార్ట్‌టైమ్ వర్కర్లు గత30 సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న కార్మికులకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే వేతనాలు చెల్లించాలని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాతశాలలు, హస్టల్‌డైలీవేజ్ వర్క్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్రప్రధాన కార్యదర్శి బి,మధు డిమాండ్ చేశారు. రాష్ట్రకమిటి పిలుపు మేరకు డైలీవేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తున్న కార్మికులు శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి అధికారులకు వినతి పత్రం అందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2021 జూన్15న ఆర్థికశాఖ విడుదలచేసిన జీఓ64 ప్రకారమే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం మౌఖిక ఆదేశాలు ఇవ్వడం ధారుణమన్నారు. దీంతో కార్మికుల వేతనాలు తగ్గుతున్నాయని, వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం వేతనాలు తగ్గించడం సహజన్యాయ సూత్రాలకు విరుద్దమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారమే చేసిన బిల్లులు పాసుచేసి తక్కువగా చెల్లించిన వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, కార్మికులు బి.వీరన్న, నరసింహరావు, లక్ష్మీ, తదితరులున్నారు.



## విద్యార్థిసంఘాల నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక చర్య

**గార్ల, మార్చి21 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రబడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు కెటాయించడాన్ని నిరసిస్తు పిడిఎస్‌యు ఆద్వర్యంలో శుక్రవారం తలపెట్టిన ఛలో అసెంబ్లీ సందర్బంగా విద్యార్థి సంఘాల నాయకులపై విఛక్షణ రహితంగా చర్యలు తీసుకుంటు అక్రమంగా అరెస్టులు చేసి నిర్బందించడం అప్రజాస్వామిక చర్యలని వీటిని ఖండించాలని పిడిఎస్‌యు మండల కార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం విద్యారంగానికి 20శాతం నిధులు కెటాయించాలని, రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమహస్టల్, గురుకులాలు, మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, నూతనంగా ఏర్పాటుచేసిన పాలిటెక్నిక్, జెఎన్‌టియు కళాశాలలకు నూతన భవనాలను నిర్మించడానికి సరిపడ బడ్జెట్ కెటాయించాలని డిమాండ్ చేస్తు ప్రభుత్వ విద్యను నీరుకార్చే కుట్ర జరుగుతుందని, ఇది విద్యావ్యతిరేక బడ్జెట్‌అని ఆరోపించారు. జాతీయవిద్యా విధానాన్ని వ్యతిరేకిస్తు అసెంబ్లిలో తీర్మాణం చేయాలని, ఉస్మానియా యూనివర్సిటిలో వీసి ప్రకటించిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని, యూజిసి నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తు అసెంబ్లీలో తీర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## హెచ్‌సియు భూముల వేలం ఆపాలి

**కురవి,మార్చి21,ప్రభాతవార్త:**




ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ వందేమాతరం ఉద్యమం నుండి ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమం వరకు అనేక విద్యార్ధి ఉద్యమ పోరాటాలు జరిగాయి. ఇటువంటి చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో వైస్‌చాన్స్‌లర్ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొలిపాక వీరేందర్ మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ సర్క్యులర్ జారీ చేశారని యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు చేయరాదన్నారు. తక్షణమే యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ అట్టి సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలన్నారు. యూనివర్సిటిలో విద్యార్థులు ఇచ్చిన బంద్‌కు వ్యతిరేకంగా పోలీసులతో విద్యార్థులను అక్రమ అరెస్టులు చేయడం జరిగిందని ఇటువంటి నిర్ణయాలు సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల నాయకులు గణేష్, మురళి, భరత్, వైష్ణవి, సిద్దు, సంపత్, వరుణ్, పూజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో బోనస్ జమచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బయ్యారం,మార్చి21,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో రైతుల పాలిట దేవుడుగా మారారని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటకు క్వింటాల్‌కు రూ.500బోనస్ చెల్లించారని తెలిపారు. 2024-25 సంవత్సరానికి 2884మంది రైతులు, కౌలు రైతులు 1,54,570/- క్వింటాళ్ల సన్నరకం ధాన్యాన్ని ఐకెపి, సొసైటిల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించినట్లు సమాచారం. ప్రభుత్వం మార్చి మొదటి వారం నుండి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ప్రతి క్వింటాల్‌కు రూ.500బోనస్ డబ్బులు జమ చేస్తుంది. ప్రభుత్వం వద్ద నిధుల కొరత వల్ల పంట బోనస్ రైతుల ఖాతాల్లో వేయ్యడం కొంత ఆలస్యం





అయిందని ఎట్టకేలకు బోనస్ రైతుల ఖాతాల్లో పడడంతో సంతోషం వ్యక్తం చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టా ఉన్న భూ యజమానులకు రైతులకు రైతుబంధు ఇచ్చి చేతుల దులుపుకున్నా రన్నారు. పంట పండించే కౌలు, చిన్న, సన్నకారు రైతులను విస్మరించిందని వాపోయారు. రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్ణయంతో రాబోయే రోజుల్లో రైతులకు మరింత ప్రొత్సహంతో పంటసాగు చేయడం జరుగుతుందని తెలిపారు.

**-రైతు నామ బాబురావు:** రైతులకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్లుగానే రైతులు పండించిన పంటకు బోనస్ జమ చేశారు.

**-తాటికొండ మహిపాల్‌రెడ్డి:** నేను డిసెంబర్ చివరి వారంలో రెండుసార్లు సొసైటి ధాన్యం కొనుగోలు కేంద్రంలో 56క్వింటాళ్ల ధాన్యాన్ని విక్రయించానని వాటికి సంబందించిన డబ్బులు జనవరి నెలలో ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రూ.500 బోనస్‌ను మొత్తంగా రూ.28వేలు ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా ప్రారంభమూన పది పరీక్షలు



**మరిపెడ,మార్చి21,ప్రభాతవార్త:** పదొవ తరగతి విద్యార్థులు పరీక్షలను ప్రశాంత ంగా నిర్వహించాలని మండల ఎంఈవో అనితాదేవి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ మోడల్ సూక్‌లో 200/200, జెడ్పిహెచ్ఎస్ సీతారాంపురం 126/126, జెడ్పిహెచ్ఎస్ మరిపెడ 125/సోషల్ మీడిమాటిఎస్: డబ్యూ, స్కైల్ 178/2005, ఈ నైబ ఎనమిది అయినట్లు తెలపారు. మొత్తం 33ఉ, సోషల్ వేల్ఫేర్ స్కూల్, టిఎస్ డబ్యూఆర్ఎస్, పాఠశాల విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాసి వందశాతం ఉత్తీర్ణత సాదించాలన్నారు.

## ఆశా వర్కర్లకు రూ.26వేలు చెల్లించాలి

ఇనుగుర్తి,మార్చి 21, ప్రభాతవార్త

ఆశా వర్కర్లకు రూ.26వేల వేతనం చెల్లించాలి కొరుతూ సిఐటియు పిలుపులో బాగంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కొరుతూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో 16సంవత్సరాలుగా ప్రభుత్వ పథకాల సర్వేను ప్రజలకు చేరవేస్తు గర్బిణీ,బాలింతలకు ఎన్నొ సేవలందిస్తున్నారని,ఇప్పటికైన అశావర్కర్ల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని పనికతగ్గ వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు గుజ్జునూరి లలిత,కేతం మంజుల,శ్యామల,గుగులోతు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

నెల్లికుదురు,మార్చి 21, ప్రభాతవార్త



మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన 358 మంది విద్యార్థులను మండల కేంద్రానికి చెందిన మోడల్‌స్కూల్.ఉన్నత పాఠశాలల్లో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా,శుక్రవారం నిర్వహించిన మొదటి పరీక్షలో మోడల్‌స్కూల్ పాఠశాలలో 1 మాత్రమే గైరాజర్ కాగ,మిగితా 357మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు స్దానిక ఎంఈఓ రాందాసు తెలిపారు.కాగ పరీక్ష రాస్తున్న ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ విద్యార్థులకోసం ముందస్తుగా మెడికల్,అంబులెన్సు సౌకర్యం చేయగా,స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

**చిన్నగూడూరులో....:** మండలంలోని కెజిబివి పాఠశాలతో పాటు ఎల్లంపేట, జయ్యారం, వి.ఎస్ లక్ష్మిపురం, పర్వతగిరికి చెందిన విద్యార్థులు పరీక్ష కేంద్రంలో పరీక్షలకు హాజరైయ్యారు. మొదటి రోజు 201కి గాను 201మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పరీక్ష కేంద్ర సూపరింటెండెంట్ కోట్యనాయాక్ తెలిపారు.

## ఎండిన పంటపొలాలకు నీరందించాలని రైతుల రాస్తారోకో

బచ్చన్నపేట, మార్చి 21 పభాతవార్త :



ఎండిన పొలాలకు నీరు అందించాలనే ఉద్దేశంతో బచ్చన్నపేట మండలంలోని కట్కూర్, వివిఎస్ఆర్ నగర్ గ్రామ రైతులు సోలామైల్ స్టేజి వద్ద జనగామ-సిద్దిపేట జాతీయ రహదారిపై శుక్రవారం రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్కూరు గ్రామ మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్, వివిఎస్ఆర్ నగర్ సర్పంచ్ కోనేటి స్వామి , గ్రామ శాఖ అధ్యక్షులు ముసిని శ్రీశైలం, ఉప సర్పంచ్ ఓరుగంటి శ్రీనివాస్ తోపాటు రైతులు ముసిని ఎల్లయ్య, బుల్లి అయిలయ్య, మరికింది యాదయ్య, కెంగేర్ల రవి, పిడుగు మహేష్, గుజ్జుల బాలనరసయ్య, గడిపే సిద్ధి రాజయ్య, ఎనుగుల సాయిలు, ఒగ్గు ఐయాలం, ఎనుగుల ప్రశాంత్, ముసిని భానుచందర్, పబ్బాలరాజు, తమ్ముడి రజనీకాంత్ , కళ్యాణం రవి, సత్యనారాయణ, గొడుగు సతీష్, వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాదవ శంఖారావ సదస్సును విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, మార్చి 21 పభాతవార్త :

ఈనెల 28న జరగనున్న యాదవ శంఖారావ సదస్సుకు యాదవులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చెవుల రాజుయాదవ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కోమల్ల గ్రామంలో సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తాటికొండ వెంకటేష్ యాదవ్ కలిసి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ యాదవులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు సర్వాయిపాపన్నగౌడ్ నామకరణం చేయాలని దీక్ష

జనగామటౌన్, మార్చి 21 పభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జనగామ జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్‌చేస్తూ జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ముందు గౌడ ఐక్యసాధన సమితి (జేఏసీ) రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన దీక్షా చేపట్టారు. ఒక్కరోజు దీక్షలో భాగంగా చేపట్టిన నిరసన దీక్షలో హైదరాబాద్ గౌడసంఘం నాయకులు జైహిందుగౌడ్, గౌడసంఘం జిల్లా నాయకులు పొడిశెట్టి వెంకన్నతోపాటు రాష్ట్రంలోని అన్ని పార్టీలలో ఉన్న గౌడసంఘం ముఖ్యనాయకులు, జనగామ జిల్లాలోని అన్నిపార్టీల గౌడసంఘం నాయకులు పాల్గొనాననరు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎఇన్నకల్లో గౌడసంఘంకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, అవి వెంటనే అమలు చేయాలని, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ ఎన్నికల్లో గౌడ కులస్తులు ఉంటే వారికి మన ఓటు వేసి ఐక్యతతో గెలిపించాలని, అదేవిధంగా ఎన్నికల్లో పోటీకి గౌడసంఘం నాయుకలు ఎవరు లేకపోతే బీసీలలో ఎవరు ఉంటే వారికే ఓటువేసి గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ అయిన జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పేరును జిల్లాగా నామకరణం చేయాలని లేనిపక్షంలో హైదరాబాద్‌లో కూడా నిరసన తెలియచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనగామ జిల్లాలో ఉన్న అన్నిపార్టీల గౌడసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గ్రామ సర్పంచ్ మృతిపట్ల నివాళులు

రఘునాథపల్లి, మార్చి 21 పభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో శ్రీమన్నారాయణ పురం గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లూరి అయిలయ్య మృతిచెందాడు. ఈసందర్భంగా విషయం తెలుసుకున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.రాంబాబు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి అయిలయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు గోల్లూరి బిక్షపతి, సుదర్శన్, అంజయ్య, సత్తయ్య,శేఖర్ బాబు,యాదగిరి,ప్రభకర్, మలయ్య, వీరాస్వామి, నారిసింహులు, గ్రామ సోషల్ మీడియా ఇన్‌చార్జి మాచర్ల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## జీబీ తండా గ్రామ మహిళా కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, మార్చి 21 పభాతవార్త :



మండలంలోని గిద్ద బండతండ గ్రామ మహిళ కాంగ్రెస్ కమిటీని మాజీ ఎంపిటిసి బానోత్ బిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ మహిళా అధ్యక్షురాలుగా ధరావత్ వినోద, ఉపాధ్యక్షులుగా భూక్య దేవినాయక్, కార్యదర్శిగా బానోత్ రేణుక, ప్రధాన కార్యదర్శిగా రూపావత్ లత, కోశాధికారిగా లకావత్ లత కార్యవర్గ సభ్యులుగా బానోతు చంద్రకళ, బానోత్ లలిత, బానోతు అరుణ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తొర్రూరు వార్త

## విలేకరీ కుటుంబాన్ని పరామర్శించి మాజీ ఎమ్మెల్యే

నర్సింహులపేట,మార్చి 21, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన అంధ్రప్రభ విలేకరి కొండబత్తిని రవకుమార్ తల్లి అనసూర్య ఇటీవల అనారొగ్యంతో మృతి చెందటంతో విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబాన్ని పరామర్శించి,అండగా ఉంటామని భరోసా కల్పించారు. బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్,గ్రామశాఖ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్,తొర్రూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బండ బిక్షం,నాయకులు సత్తిరెడ్డి, వెంకటేశ్వర స్వామి దేవస్దానం మాజీ చైర్మెన్ మిర్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,బిసి బిల్లులు ఆమోదించడం చారిత్రాత్మకం

ఇనుగుర్తి,మార్చి 21, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ బిల్లు,బిసి 42% రిజర్వేషన్ బిల్లులు కల్పిస్తూ అసెంబ్లీలో అమోదింపచేయడం పట్ల మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లీ సతీష్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభీషేకం చేశారు. జిల్లా నాయకులు బాబురావు,కట్టయ్య, మార్కెట్ డైరెక్టర్ రాము,వివిద గ్రామాల అధ్యక్షులు సతీష్,సురేష్,శ్రీనివాస్‌రెడ్డి,జనార్దన్,బైరు శ్రీనివాస్, యాకాంతం, జగన్‌లతోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమేశ్వరుడి హుండీ ఆదాయం రూ.14.79లక్షలు

పాలకుర్తి, మార్చి 21 పభాతవార్త :

శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.14,79,121 సమకూరినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025, జనవరి 18 నుంచి 2025 మార్చి 21 వరకు భక్తులు హుండీలో సమర్పించిన 62రోజుల కానుకల ఆదాయాన్ని శుక్రవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ ఎం.వెంకటలక్ష్మి పర్యవేక్షణలో లెక్కించారు. ఈసందర్భంగా హుండీ లెక్కింపులో అమెరికా కరెన్సీ నోట్లు 5(14 డాలర్లు), ఇంగ్లాండ్ 3(15 పౌండ్స్), ఒమెన్ 1(100) బైసా వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, మహబూబాద్ చెందిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అంగడి లీజు రూ.17 లక్షలకు ఖరారు

*గూడూరు, మార్చి 21, ప్రభాతవా*

గూడూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశువుల సంతను వచ్చే ఆర్థిక సంవత్సరానికి లీజ్ కు ఇచ్చేందుకు శుక్రవారం పెసా గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని 40 మంది గిరిజనులు అంగడి లీజు దక్కించుకునేందుకు పోటీపడ్డారు. ఇందులో వాంకుడోత్ సోమన్న అనే గిరిజనుడు అత్యధికంగా రూ. 17 లక్షల 10 వేలకు అంగడిని లీజుకు తీసుకునేందుకు ముందుకు రాగా గ్రామసభలో ఏకగ్రీవంగా అంగడి సోమన్న పేరున ఖరారు చేస్తూ తీర్మానించారు. ఈ పెస గ్రామసభలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎస్ శ్వేత, డి ఎల్ పి ఓ కనకదుర్గ, ఎంపీ ఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సిసి రోడ్లు

*గూడూరు, మార్చి 21, ప్రభాతవా*

మ్తండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలో సిసి రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2.50 కోట్లు విడుదల చేసిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో



శుక్రవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ అంతర్గత రోడ్ల నిర్మాణాలు మంజూరు చేశారన్నారు. ఈ రోడ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి కూడా నిధులు ఇవ్వకున్నా కాంగ్రెస్ నాయకులు తోట పోటీగా కొబ్బరికాయలు కొడుతూ రోడ్ల పనులు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారెడి తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు ...బీసీ బిల్లుకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, బీసీ బిల్లుపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగపరమైన విధానాలతో ముందుకు పోవడం లేదని అన్నారు. బీసీలను మరోసారి మోసం చేసే కుట్రగా ఉందని అన్నారు. గ్రామాల్లో పాలన పడిక వేసిందని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన మల్లేష్, చెల్పూరి శ్రీశైలం, బత్తుల లక్ష్ మ్రణ్, కోరే అనిల్, పాండవుల మల్లయ్య, చెల్పూరి రాజు, బురుగు సాయికుమార్, యశ్వంత్ , దేవ్ సింగ్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

*గూడూరు, మార్చి 21, ప్రభాతవా*

బ్తీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆమోదించడం, ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ



గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు గూడూరు బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడొత్ కొమ్మాలు, బుడిగే సతీష్, బొల్లికొండ మధు, అర్రం వీర స్వామి, రాసమల్ల యాకయ్య, శంకర్, రసూల్, శ్రీనివాస్, మంగిలాల్, బాలు, ఎలమందల శ్రీను, గంగయ్య, శ్రీను, అజ్మీర మాలు, నాగరాజు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ని కలిసిన మండల కోఆర్డినేటర్

*కొత్తగూడా మార్చి 21 ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించిన కొత్తగూడ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్ కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా కొత్తగూడ మండల నికి అదనంగా యూనిట్లు కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. అందుకు ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## పది పరీక్షలు ప్రశాంతం

*గూడూరు, మార్చి 21, ప్రభాతవా*

గ్తూడూరు మండలంలో ఎస్ ఎస్ సి వార్షిక పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. గూడూరులో ఏర్పాటుచేసిన మూడు పరీక్ష కేంద్రాల ద్వారా మండల వ్యాప్తంగా వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న పాఠశాలల ఎస్ఎస్సి విద్యార్థులు 510 మంది తొలి రోజు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు అందుబాటులో ఉంచడంతోపాటు వైద్య సిబ్బంది కూడా శిబిరాలు ఏర్పాటు చేశారు. ఎంఈఓ రవికుమార్ పరీక్షా కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసి పరీక్ష హాల్స్ లోకి పంపించారు. మొదటిరోజు నూరు శాతం హాజరు నమోదైనట్టు ఎంఈఓ తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ కూడా సందర్శించిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కార్గో ద్వారా భద్రాద్రి తలంబ్రాలు

*కసముద్రం, మార్చి 21, ప్రభాతవా*

భ్తద్రాచలంలో ఏప్రిల్ 6న సీతారాముల కళ్యాణం జరుగుతుండగా ఈ కార్యక్రమానికి వెళ్లలేని భక్తుల కోసం స్వామివారి కల్యాణ తలంబ్రాలను టిజీఎస్ఆర్టిసి కార్గో సేవల ద్వారా బుక్ చేసుకుని వాటిని



పొందవచ్చని కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు. కేసముద్రంలో స్వామివారి కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసముద్రంలోని కార్గో కార్యాలయంలో ముందస్తుగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల కోసం రూ.151 చెల్లించి బుక్ చేసుకోవాలని, ఈ సదవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేసముద్రం కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వేలాద్రిని సంప్రదించాలన్నారు.

## పోరాటాల ఫలితమే జలాల విడుదల

*కసముద్రం, మార్చి 21, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి, అర్పణ పల్లి గ్రామాల మధ్యలో ఉన్న వట్టి వాగు ఎండిపోయినందున రైతుల పంటలు ఎండిపోవుచున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్ఆర్ఎస్పీ జలాలను అట్టి వాగులోకి విడుదల చేసి రైతుల పంటలు కాపాడాలని కోరుతూ టిఆర్ఎస్,ఎం సిపిఐయు పార్టీల పోరాట ఫలితమే జలాలు విడుదల కావడం జరిగిందని ఉప్పరపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏలబోయిన సారయ్య, ఎం సిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నలు అన్నారు. వారి ఆధ్వర్యంలో శుక్రవారం వట్టే వాగుప్రాంతాన్ని పరిశీలించారు. ఇట్టి జలాలు రైతుల పంటలతోపాటు వేసవికాలం మొత్తం పశుపక్షాదులకు ఉపయోగపడతాయని అన్నారు. రైతులకు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, అధికార, అనాధికారులకు, మీడియాకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకల కుమారస్వామి,అంకిరెడ్డి యాకయ్య,గూడూరు వెంకన్న పాల్గొన్నారు.








## ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి

*కొత్తగూడ మార్చి 21 ప్రభాతవార్త*

తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల మరియు మున్సిపల్ కార్మికుల రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కొత్తగూడ గంగారం మండలాలకు సంబంధించిన



తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మికుల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదర్శ గ్రామ పంచాయతీ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం కొంత నిరక్ష్యాన్ని వహిస్తూ వారికి రావలసిన బెనిఫిట్స్ను అందించడంలో జాప్యం చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రెండు కార్మిక సంఘాలు విలీనం కావడం జరుగుతుందని వారు అన్నారు. ఈనెల 27న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ఆదర్శ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం, మరియు ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సంఘాల విలీన సభను గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఐ ఎఫ్ టు ఏరియా నాయకులు పసునూరి రాజమల్లు, ఐలబోయిన నరేష్, బానోత్ మోహన్, వెంకన్న, గట్టి సమ్మక్క, పాల్గొన్నారు.

## జార్జిరెడ్డి పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీ

**- అధ్యక్షులుగా దుర్గం సారయ్య**

**- ప్రధాన కార్యదర్శిగా బాషబోయిన వేణురాజ్**

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 21 ప్రభాతవార్త :*

జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కమిటీని కాకతీయ యూనివర్సిటీలో జరిగిన జిల్లా నిర్మాణ జనరల్ బాడి సమావేశంలో జార్జిరెడ్డి పీడీఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ప్రతినిధులు ఎన్నుకున్నారు. నూతన కమిటీ ని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వరరావు ప్రతిజ్ఞ చేయించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన అధ్యక్షులుగా దుర్గం సారయ్య (రీసెర్చ్ స్కాలర్,కె.యూ), ప్రధాన కార్యదర్శిగా బాషబోయిన వేణురాజ్ ఉపాధ్యక్షులుగా శివశంకర్, సహాయ కార్యదర్శిగా మహ్మద్ కలాం, కోశాధికారిగా నవీన్, సభ్యులుగా వంశి, అనుష, సిద్ధూ, ప్రశాంత్, రిషి, అరవింద్, రాంచరణ్, కార్తీక్, విక్రమ్‌లతో నూతన కమిటీ



ఎన్నుకున్నారు. జార్జి రెడ్డి పీడీఎస్‌యు నూతన ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దుర్గం సారయ్య, బోషబోయిన వేణురాజ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు, జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రారంభమైన పది పరీక్షలు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్,మార్చి21,ప్రభాతవార్త:**
జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో పదొవ తరగతి పరీక్షలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షల సరళిని శుక్రవారం పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో 8183మంది విద్యార్థులకు గాను 8176మంది పరీక్షలకు హాజరైయ్యారని 99.91శాతం నమోదు అయినట్లు తెలిపారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



# వ్యవసాయ మార్కెట్‌లో ఇష్టారీతిలో కొనుగోళ్లు

## -లైసెన్స్ నెంబర్‌లు లేకుండా రైతుకు రశీదుల అందజేత
## -రైతు నుండి రూపాయి కటింగ్ చేస్తున్న వైనం
## -కొనుగోలు చేసిన వారం తర్వాత కూడా పడని డబ్బులు
## -ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

**మహబూబాబాద్ బ్యూరో,మార్చి21,ప్రభాతవార్త:**
మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ట్రెడర్లు కొనుగోలు చేసే సరకులకు సరైన బిల్లులు ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారు ఇచ్చిన బిల్ రశీదులో కనీసం వారి పేరు గాని, లైసెన్స్ నెంబర్ గాని, ఫోన్‌నెంబర్ గాని లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ సరకును



కొనుగోలు చేసిన వ్యాపారస్థులు తమకు ఏదైనా నష్టం వాటిల్లితే రైతులు ఎవరిని అడగాలని ప్రశ్నిస్తున్నారు. వారు ఇచ్చిన రశీదులో ఎటువంటి వివరాలు లేకపోవడంతో ఈ రశీదు ఎక్కడ కూడా చెల్లదని వారు వాపోతున్నారు. ట్రేడర్‌లు అడ్రస్ లేకుండా పోతే మార్కెట్ వారు బాధ్యత వాహిస్తారా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. అదేవిదంగా మహబూబాబాద్ ఇనామ్ వ్యవసాయ మార్కెట్‌లో రైతుల నుండి కొనుగోలు చేసే సరకులకు ఎలాంటి కటింగ్ లేకుండా తీసుకోవాల్సింది పోయి రైతుల వద్ద ఒక రూపాయి కంటింగ్ చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కటింగ్ చేసిన వారం రోజుల వరకు కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు పడపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు తమ పంటలకు పెట్టుబడి కింద తెచ్చిన అప్పులు తీర్చుకుందామని సరుకులను విక్రయిస్తే అవి విక్రయించినా వారం రోజులైన డబ్బులు పడకపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని వాపోతున్నారు. రైతులు సరకు అమ్మితే డబ్బులు వెంటనే వస్తాయని ఇచ్చిన అప్పుల వారు ఇంటి ముందుకు వచ్చి గొడవలు చేస్తుంటే తాము ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా సంబందిత మార్కెట్ అధికారులు దీనిపై చొరవ తీసుకొని కొనుగోలు దారులు ఇచ్చే రశీదులో అన్ని వివరాలు ఉండేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

**మార్కెట్ కార్యదర్శి వివరణ:** ఇట్టి విషయం మా దృష్టికి రాలేదని దీనిపై విచారణ చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రేడర్లు ఇచ్చే రశీదులో అన్ని వివరాలు ఉండేలా చూస్తామని హామి ఇచ్చారు.

# వడదెబ్బ తగలకుండా తగు చర్యలు

## - మండలస్థాయిలో టాస్క్‌ఫోర్స్ కమిటీ
## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
వడదెబ్బ తగలకుండా చేపట్టాలిసిన కార్యాచరణ మీద అన్ని మండలాలో వివిధ శాఖలకు చెందిన అధికారులతో టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం లింగాలఘనపూరం ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొన్నారు. ఈసందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రత నియమాలు పాటిస్తూ జనసంద్రం ఉండేచోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మండలానికి సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మందులను అందుబాటులో పెట్టుకోవాలన్నారు. మార్చ్, ఏప్రిల్, మే.. మూడు నెలలు అతి జాగ్రత్తగా ఉండాలన్నారు. మండలస్థాయిలో తహసీల్దార్, ఎస్సై, ఎంపీడీఓ, మెడికల్ అధికారి తో కలిపి టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించామని వడదెబ్బకు గురైతే వెంటనే సమాచారం



ఇవ్వాలన్నారు. వడదెబ్బకు ఏ ఒక్కరు గురి కాకుండా ఏఏ సమయంలో బయటికి రావాలో ఎప్పటికప్పుడు ప్రజలకి అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఈజీఎస్ పనుల గురించి మండలానికి ఉన్న టార్గెట్ ప్రకారంగా ఉపాధిహామీ పనులను పూర్తి చేయాలన్నారు. క్లస్టర్ లెవల్ మీటింగ్‌లను ఎప్పటికప్పుడు పెట్టుకోవలన్నారు. సాగునీరు సమస్యలు దృష్టికి రాగానే వెంటనే వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయి సందర్శన చేసి సమస్యను పరిష్కరించి వాస్తవలను రైతులకు తెలియజేయాలన్నారు. మండలంలో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అవగాహన కల్పించి రాయితీ ని వినియోగించు కునేలా ప్రోత్స హించాలన్నారు. ఎవరైతే రుసుము చెల్లించారో అట్టి వాటికి క్షేత్రస్థాయి పరిశీలనను పూర్తి చేసి ప్రొసీడింగ్ ఇవ్వాలన్నారు. టాక్స్ కలెక్షన్ ఎంత అయ్యింది అని పంచాయతీరాజ్ చట్టంప్రకారం రెడ్‌నోటిస్‌ను ఎంత మందికి ఇచ్చారని పంచాయతీ రాజ్ సెక్రటరీలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. టాక్స్‌తో పాటు నీటి పన్నును కూడా వందశాతం వసూలు చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ రవీందర్, స్పెషల్ అధికారి హతీరాం, ఎంపీడీఓ జలెంధర్ రెడ్డి, మెడికల్ అధికారి రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని పరిశీలన

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, మార్చి 22, ప్రభాతవార్త :**
పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మొదటి రోజు సెంటర్లో విద్యార్థులు పూర్తి గా హాజరు, తొలి రోజంతటి ఉత్సా హంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షి ంచారు. అలాగే ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపరెంట్ వజ తిరుపతి మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగ ఝాన్సీని సూచించారు.



## విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో

# మిగిలిన అన్ని పరీక్షలను సమర్థవంతంగా రాయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
### పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరోశీలించిన జిల్లా కలెక్టర్

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**
10వ తరగతి పరీక్షా కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా



పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సా హంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షి ంచారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సిఎస్ లు

## ముదిరాజ్‌లను అరెస్టు చేయడం సరికాదు

*దుగ్గొండి, మార్చి 21, ప్రభాతవార్త*




ముదిరాజ్‌లను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని శుక్రవారం ముదిరాజ్‌ల సమస్యల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మెనిఫేస్టోలో పెట్టిన విధంగా ఆ సమస్యలను అసెంబ్లీని ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముట్టడిస్తారని ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు పల్లె రమేష్లను అరెస్టు చేసి వ్యక్తిగత పూచిపూ వదిలిపెట్టారన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*దుగ్గొండి, మార్చి 21, ప్రభాతవార్త*



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన బోల్ల రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం బోళ్ల వంశీకులు మృతుడి కుమార్తెలను పరామర్శించి కూతుళ్లకు మనోధైర్యం కల్పించారు. బోళ్ల వంశీకులు 14 మంది కలిసి చేయి చేయి కలిసి ఒక్కటై ఐక్యంగా రూ.10వేలు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ల కొమురయ్య, బోళ్ల శ్రీనివాస్, బోళ్ల రమేష్, జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్‌ముదిరాజ్, పెండ్యాల కృష్ణముదిరాజ్, ఓరుగంటి తిరుపతి, జటబోయిన రాజేందర్, దండు కర్ణాకర్, నీరటి మురళి, సంకెళ్ల స్వామి, పెండ్యాల కమలహాసన్‌ముదిరాజ్‌లను మెపా ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నల్లబెల్లి, మార్చి 21, ప్రభాతవార్త*



మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మాడుగుల అజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆ కుటుంబానికి నర్స ంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుల కుటుంబానికి రూ.6వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, గ్రామ పార్టీ అద్యక్షులు శ్రీపతి సుమన్, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ విద్యా, కమిటి చైర్మన్ రాయసాబ్, వక్కల యోగేశ్వర్, కుమారస్వామి, మామిడి కృష్ణ, సుమన్, గణేషన, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-3లో ఎంపికైన

*చెన్నారావుపేట, మార్చి 21, ప్రభాతవార్త*



టిఎస్‌పిఎస్ గ్రూప్-3 పరీక్షల్లో ఎంపికైన వారికి తోటి మిత్రులు శుక్రవారం సన్మానించారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన అన్నబీరేంద్ర జోరు నాగేశ్వర్‌లు గ్రూప్-3లో ప్రతిభ చాటుకున్నారు. బీరేంద్ర హాస్టల్ సంక్షేమ అధికారిగా యోగేశ్వర్ నర్సింగ్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు అతని మిత్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఈ ఇరువురిని మిత్రులతో కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. మిత్రులు హరిప్రసాద్, విజయ్, రమేష్, సంతోష్, ప్రవీణ్, రాజేందర్, తిరుపతి, అనిల్, రాజు, కుమారస్వామి, వీరస్వామి, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

*చెన్నారావుపేట, మార్చి 21, ప్రభాతవార్త*



పదో తరగతి వార్షిక పరీక్షలు మండలంలో శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు ఈ నెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగనున్నాయి. ఇందుకు గాను మండలంలోని చెన్నారావుపేట హైస్కూల్ అమీనాబాద్ మోడల్ పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులంతా ఉదయం 9గంటల లోపే ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ముందుగా విద్యార్థులను నిషితంగా పరిశీలించి కేంద్రంలోకి అనుమతించారు. అలాగే సంబంధిత విద్యాశాఖాధికారులతో పాటు ఎస్ఐ రాజేష్‌రెడ్డి పరీక్షా కేంద్రాలను సందర్శించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా అప్రమత్తం అయ్యారు. తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. ఆయా కేంద్రాల్లో విద్యార్థులకు తగిన వసతులు కల్పించారు.

## బూరుగడ్డలో ఘనంగా గోపూజా

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి21,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రము లో సాంప్రదాయబద్దంగా గోపూజ ను నిర్వహించారు.శుక్రవారం స్వామివారికి ప్రాతఃకాలపూజ, నిత్యఅర్చనల అనంతరం గోపూజ మహోత్సవం అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ పూజల్లో దాతలు మంచాల శ్రీధర్ కవిత ,గోపగాని యాదగిరి మాధవి లత దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.తదుపరి భక్తులకు స్వామి వారి దర్శనం,తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలో ఏప్రిల్ 1నుంచి ఏడాదిపాటు లడ్డుపులిహోర ప్రసాదములు అమ్ముకునే హక్కుని కోదాడ మండలం కొమరబండ గ్రామానికి చెందిన బుశ్య శ్వేత అనిల్‌కుమార్ కు హక్కుపత్రాన్ని అందించారు.వేలంపాట ద్వారా దేవాలయానికి రూ35 వేలు లభించినట్లు ఆలయచైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయచైర్మన్ యరగాని గురవయ్యగౌడ్,ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్,మేరీగ కవిత,వేముల నరసింహారావు,కోల కృష్ణప్రసాద్,పెనుబెల్లి హనుమంతరావు, ఆలయఅర్చకులు హరీష్ కుమారాచార్యులు,ఈవో ఎంపీ లక్ష్మణరావు,యరగాని గోపాలం,గురుస్వామి,వినోద్,వీరబాబు,యలమంచమ్మ, అనసూర్యమ్మ, అనిత,యశోద,అశ్విని,ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## భౌతిక శాస్త్ర పరిశోధన ప్రయోగశాలను ప్రారంభించిన ఉపకులపతి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం భౌతికశాస్త్ర విభాగంలో మెరుగైన పరిశోధనలకు అనుగుణంగా అభివృద్ధి పరచిన ప్రయోగశాలను ఉపకులపతి ఆచార్య కాజా హుస్సేన్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనబాహుల్యానికి ఉపయుక్తమైన నాణ్యమైన పరిశోధనల అవసరాన్ని గుర్తు చేశారు. సవాళ్లకు పరిష్కారాల దిశగా అభ్యసనం ఉత్తమ ఫలితాలను ఇస్తున్నట్లు రుజువైందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి,ప్రిన్సిపాల్ డా॥కే.ప్రేమ్‌సాగర్,సైన్సెస్ డీన్ ఆచార్య వసంత, సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,విభాగ అధిపతి డా॥కొప్పుల సత్తిరెడ్డి,డా॥ఎన్.బిక్షమయ్య,డా రమేష్,డా శాంత కుమారి,ఆదిరెడ్డి, వీరస్వామి,డా రూప,డా శివరాం తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే అక్రమ అరెస్టులా?



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21*

తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు,ట్రాన్స్‌పోర్ట్,హమాలి,సెక్యూరిటీ గార్డ్స్ తదితర అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు సిఐటియు ఆధ్వర్యంలో హైదరాబాదులో మహాధర్నాకు పిలుపునివ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న,ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ మాట్లాడుతూ ఈ మహాధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎక్కడికక్కడే సిఐటియు నాయకులను అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లో నిర్బంధించడం నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు.అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కార్మిక నేతలను అరెస్ట్ పైన ప్రభుత్వం దృష్టి పెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించడం పైన దృష్టి పెట్టాలని అన్నారు

## నిత్యావసర సరుకులు పంపిణీ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 21*



మండలంలోని ఔరవాణీ గ్రామ మాజీ ఎంపీటీసీ ముప్పిడి ఇస్తారి,మాజీ సర్పంచ్ ముప్పిడి పిచ్చమ్మ ప్రథమ వర్ధంతి జ్ఞాపకార్థంగా వారి దత్తపుత్రిక చింతకింది పుష్పలత లింగయ్య, సోదరుడు ముప్పిడి మారయ్య ఎల్లమ్మ లు 20 మంది వికలాంగులకు,నిరుపేదలకు బట్టలు,నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.గతంలో తన తల్లి ఆర్థికంగా స్థిరపడిన వారికి ఆర్థికంగా సహాయం చేస్తే,తన సహాయం తీసుకున్న వారి చేతుల్లోనే హత్యకు గురికావటం కుటుంబంలో అందరి మనసులకు గాయం చేసింది.ఇక సహాయం చేస్తే నిరుపేదలకు,నిస్సహాయులకు మాత్రమే సహాయం చెయ్యాలి అని నిర్ణయం తీసుకుని ఈ కార్యక్రమంలో ముప్పిడి మారయ్య,ఎల్లమ్మ,పూలిజాల నరసింహ,గణేష్ పార్థు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

*కొండమల్లేపల్లి,21మార్చి,ప్రభాతవార్త:*



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అ న్యా య ిం జరిగిందని,ఏగత ప్రభుత్వ ఆనవాయితీనే కొనసాగించారని ,ఫీజ్ రీయంబర్స్‌మెంట్స్,మెస్ చార్జీలపై స్పష్టత కరువైందని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కోకన్వీనర్ రామావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు.శుక్రవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాగర్ -హైద్రాబాద్ రోడ్‌పై మండల కమిటీ ఆధ్వర్యంలో పత్రాలను దహనం చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిధులతో విద్యాభివృద్ధి సాధ్యం కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక మెస్,భవనాలు,ఖాళీల భర్తీ ,మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారని,వాటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిధులు సరిపోవని అన్నారు.ఈ నిధులతో యూనివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి నోచుకోవని,ప్రభుత్వ విద్యను ఎలా అభివృద్ధి చేస్తుందో తెలపాలన్నారు.విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ,తక్షణమే బడ్జెట్‌ను సవరించాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాఎలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు జొన్నలగడ్డ చరణ్, రామావత్ శ్రీరామ్,సాయిరాం,శరత్,విజయ్,జిల్ల కళ్యాణ్,శివాజీ,ఆరిఫ్,తదితరులు పాల్గొన్నారు.

